ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 73 పేజీలు: 12 వెల: 6.50


## అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లే: ఖర్గే
5లో

## నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు: హసీనా

## వక్ఫ్ పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం: హర్యానాలో ప్రధాని మోడీ
2లో


## గీత దాటిన మిల్లర్లపై వేటు
పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
2లో

## కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు
2లో

## నేడే కేబినెట్ భేటీ
అమరావతి, ఎస్ఐపీబీపై కీలక నిర్ణయాలు
మంత్రుల పేషీ సిబ్బందిపై చర్చ
2లో

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

దళిత పోరాట యోధుడు అంబేద్కర్
మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు
అమరావతిని పునర్నిర్మిస్తున్నాం
దళితుల అభ్యున్నతికి కట్టుబడిన టిడిపి
అంబేద్కర్ జయంతి సభలో సిఎం చంద్రబాబు


సోమవారం పొన్నెకల్లులో ప్రజావేదికపై అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను దళిత, బహుజన వర్గాలకు ఏపీలో అంది స్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ఆశయమని ఉద్ఘాటించారు. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారం భిస్తామని తెలిపారు. గత వైకాంగ్రెస్ పార్టీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు. గత ఎన్నికలో >>2


చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
Uttarakhand Simply Heaven!
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగం, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.

ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్
(హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి మీ హోటల్ లేదా ఆశ్రమంలో మీ ఆన్-ది-స్పాట్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మా బృందం వస్తుంది.

యాత్రికుల భద్రత/భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.

uttarakhandtourism.gov.in
/UttarakhandTourismOfficialPage /UTDBofficial
/uttarakhand_tourismofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్
పం. దీనదయాళ్ ఉపాధ్యాయ్ యాత్రాన్ భవన్, ఓఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గర్హి కాంట్., డెహ్రాడూన్




దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్
2
2024-25* ఆర్థిక వృద్ధిరేటులో
(*జీఎస్డీపి భారత ప్రభుత్వ సర్వే ప్రకారం)

2వ స్థానం అంటే ఏమిటి?
రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ కోసం మనం చేస్తున్న కృషి, కఠోర శ్రమకు ఇది నిదర్శనం..
త్వరలో ప్రథమ స్థానానికి చేరుకుంటామనడానికి కూడా ఇది ఒక సంకేతం..

పెట్టుబడులు పెట్టేందుకు, భాగస్వాములుగా మారేందుకు, కలసి పనిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తోంది..

#APBackOnTrack
#APWeWorkHarder



ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్ పునరాగమనం



సోమవారం పొన్నెకల్లులోని మెకానిక్ షాపులో వివరాలు అడుగుతున్న చంద్రబాబు

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

>> 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజి కవర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. బంగారు కుటుం బంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం రాష్ట్ర వ్యా ప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.తాడికొండ సమీపంలోని పొన్నె కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై ఆయన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.బహిరంగసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అం దరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు.2019-24మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు.చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్రం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు.

'నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారని సిఎం పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీవీరాంజనేయులు,ఎంఎల్‌ఏ యరపతినేని తదితరులు మాట్లాడారు.

### విదేశాల్లో ఉన్న విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. కొరివి రత్నలత, నెట్‌వర్క్ ఇంజినీర్, ఆస్ట్రేలియా మాట్లాడుతూ తనకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింని ఆమె బావోద్వేగానికి గురయింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి. అనిల్, ఇంజినీర్, కెనడా కు చెందిన యువకుడు మాట్లాడుతూ మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నా అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



సోమవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యపరిరక్షణ:మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వామ్య పరిఢవిల్లడానికి దోహదపడిందని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజా జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయకులు జి. కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్. బాలాజీ, బి. దేవదాస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌పేరుతో కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయం

**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లీం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లీం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లీంలు,పస్మాంద ముస్లీంలు, ముస్లీం మహిళలు, ముస్లీం వితంతు మహిళలు, ముస్లీం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్‌సీ, ఎస్‌టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్‌ధన్‌ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి న్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు అని మోదీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ దాన్ని బుజ్జగింపు రాజకీయాలకు వాడుకుందన్నారు. ఇటీవల కర్నాటకలోని కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ టెండర్ల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. రాజ్యాంగంలో అలాంటి వెసలుబాట్లు లేకున్నా అక్కడి ప్రభుత్వం అలా చేసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాల వల్ల ముస్లిం వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వక్ఫ్ చట్టాలను అమలు చేయలేదన్నారు. 2013లో, ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముస్లిం వర్గాన్ని ఆకట్టుకునేందుకు వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్‌పార్టీ సవరణ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, ఒకవేళ ఆ పార్టీ ఆ వర్గం గురించి ఆలోచించి ఉంటే, పార్టీ ప్రెసిడెంట్‌గా ముస్లింను నియమించేదని లేదంటే ముస్లిం అభ్యర్థులకే 50 శాతం టికెట్లు ఇచ్చేదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వక్ఫ భూముల్ని కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇవ్వలేదని, కానీ ఆ భూముల్ని ల్యాండ్ మాఫియా వాడుకుంటోందన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనలు భూముల్ని మాఫియాలు ఆక్రమిస్తున్నాయని, కానీ పాశ్మాండ ముస్లిం వర్గాలను ఎటువంటి లాభం చేయకుండా వదిలేసినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు చెప్పారు. గిరిజన భూముల్ని వక్ఫ్ బోర్డు తాకలేదని ప్రధాని పేర్కొన్నారు.



సోమవారం గొల్లపూడి యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# గీత దాటిన మిల్లర్లపై వేటు

## రైతుకు భరోసా కల్పించేలా చర్యలు

## పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈపంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాలవర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈనేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగాఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఐపిఎస్ అధికారులకు పోస్టింగులు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్ర క్యాడర్‌కు చెందిన అంజని కుమార్ ఇప్పటికి కొద్ది నెలల కితమే తాను చేస్తున్న క్యాడర్ నుంచి రాష్ట్రానికి రిపోర్టు చేసారు.ఆయనను జైలు,నేర సర్వీసుల సరిచేయడం వంటి బాధ్యతలతో కూడిన పదవిలో పోస్టు చేసారు.ఇప్పటి వరకు ఈ పోస్టును అదనపు బాధ్యతలపై నిర్వహిస్తున్న కుమార్ విశ్వజిత్ ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.ఐపిఎస్ అధికారిణి అభిలాష్ బిష్ట్ పిల్లల సంక్షేమశాఖ నుంచి రిలీవ్ అవుతారు,రహదారుల సంరక్షణ శాఖ చైర్మన్ బాధ్యతల స్వీకరిస్తారు.

# కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రూరల్ విజయవాడ ప్రాంతంలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రభుత్వ భావిస్తోంది,ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు.



సోమవారం పొన్నెకల్లులో బంగారు కుటుంబసభ్యులతో సిఎం చంద్రబాబు

# నేడే కేబినెట్ భేటీ

**విజయవాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చజరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రాగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఈ క్రమంలో వివిధ సంస్థలు, ప్రాజె క్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది.

# కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొం టున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యా లయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు,తన పరిధిలో లేని అంశాల్లో తనను నిం దితుడిగా పేర్కొంటారంటూ ఆయన ఎదురు ప్రశ్నలు సంధిం చారు.అనుహ్యాంగా విచారణకు హాజరకాలే మద్యం కేసులో విచా రణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైదరాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ విచారిస్తోంది.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు ఖిజే బ్రాండ్ల మద్యంఖీ సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.



## నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్
### మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని "ఎక్స్" వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియా డారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకు న్నారు. అసమానతలులేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద బడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి కృషి చేస్తామన్నారు.

### అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 15-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.విదియ ఉ.10.55
విశాఖ రా.3.10
వర్జ్యం ఉ.7.37-9.13
దు.ఉ.8.22-9.12, 2) రా.11.24-12.14
శుభసమయం : ఉ.6.10-6.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అధిక శ్రమ పెరుగుతుంది.

**వృషభం:** అనుకొని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. తీర్థయాత్రలు చేస్తారు.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కన్య:** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతనపరిచయాలు.

**తుల:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**మకరం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దైవ దర్శనాలు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోవుల సహజమరణాలకు రాజకీయాలకు ఆపాదించొద్దు

-2024కి 179గోవులు మృత్యువాత - మూడునెలల్లో 43గోవులు మృతి

- ఎస్వీగోశాలలో గత ఐదేళ్లలో అంతా అవినీతే - టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన ప్రకటన



మీడియాతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేవునితో సమానంగా,గోమాతను తల్లిలా భావించి పూజించే తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. టిటిడి గోశాలలో వంద ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారనమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఇఒ తోసిపుచ్చారు. గత మూడునెలల కాలంలో (జనవరి ,ఫిబ్రవరి,మార్చి)వయోభారం, వ్యాధుల కారణంగా 43 గోవులు మృతి చెందాయన్నారు. అవన్నీ సహజమరణాలేనని తెలిపారు. 2024నాటికి 179 గోవులు మరణించగా, గత టిటిడి ట్రస్ట్ బోర్డు బయటపెట్టలేదని, కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రంశ్రద్ధ తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోధాణా కాంట్రాక్టర్ వద్ద 78లక్షలు రూపాయలు కమీషన్ నొక్కేశారని ఇఒ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. గత ఐదేళ్ళలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. సోమవారం మద్యాహ్నం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ శ్యామలరావు గోవుల మృతిపై మీడియాప్రతినిధుల సమావేశంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు, గోవుల మృతిపై ఫోటోలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇఒ శ్యామలరావు అన్నారు. గత ఐదేళ్లలో గోశాలలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కనీసం విజిలెన్స్ విచారణకు కూడా అప్పటి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌లు, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి అనుమతించలేదని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారుచేశారో లేబుల్‌లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోనూ భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను గోశాలలోనికి అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్ళి సందర్శించవచ్చని అన్నారు. చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఇఒ తెలిపారు. గోవులు ప్రతినెలా సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 54 లేగదూడలు జన్మించాయన్నారు. అయితే మాజీ ఛైర్మన్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.



## బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్లాఘించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నేడు ఆయన జయంతిని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ గారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనుకబడిన, పేద, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలలో ఆత్మన్యూనత పారదోలి విద్యతోపాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ గారి సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ గారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు కట్టుబడి ఉంది. ఆ మహనీయుని జీవితంతో ముడిపడిన జన్మభూమి, శిక్షా భూమి, దీక్షాభూమి, చైత్య భూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమంతోపాటు వారి రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పాలకుల హయాంలో డా.సుధాకర్ గారు అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్నీ, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్నీ ఎవరూ మరువరు. ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమే. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామన్నారు.

## నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.బహుజన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ రాజ్యాంగం రాసారన్నారు.అంబేద్కర్ బాటలో సీఎం చంద్రబాబు అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు.

## అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి




షార్ బ్రహ్మప్రకాష్ హాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,

డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, ముత్తుచెలియన్, శంకరన్, గోపీకృష్ణ, షార్‌లోని సీనియర్ మేనేజర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి సుప్రభాతసేవలో అన్నాలెజినోవా

- వెంగమాంబ అన్నప్రసాదకేంద్రంలో రూ.17లక్షలు వితరణ

- స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అటు హిందూ సాంప్రదాయాలను ఇటు టిటిడి ఆలయ నిబంధనలను పాటిస్తూ ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అచ్చతెలుగు ఆడపడచులా ఆమె చీరలో సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆద్యంతం ఆమె ఆలయంలో భక్తిభావంతో గడిపారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె కుమారుడు మార్క్‌శంకర్ పవనోవిచ్ ఇటీవల సింగపూర్‌లో అగ్నిప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడిన విషయం విదితమే. ఆరోగ్యంగా కోలుకోవడంతో కుమారుడి పేరున ముందుగా ఆమె తిరుమలకు చేరుకుని ఆదివారం రాత్రితలనీలాలు సమర్పించారు. వరాహస్వామిని దర్శించుకోవడం విశేషం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,సతీమణి అన్నా లెజినోవా కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంగా కోలుకోవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులకు అన్నదానం వితరణ చేశారు. స్వయంగా లెజినోవా 17లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి అధికారులకు అందజేశారు. మధ్యాహ్నం ఒకపూటకు అయ్యే అన్నదానం ఖర్చు 17లక్షలు రూపాయలు అందించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. తోటిభక్తులతో కలసి ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. వెంగమాంబ భవనంలో ఆమెను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలసి పలకరించారు. అన్నప్రసాదాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. లెజినోవాను చూడటానికి పవన్ అభిమానులు, కూటమి నేతలతో సందడిగా మారింది. మధ్యాహ్నం ఆమె తిరుమల నుండి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారు. కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆపదమొక్కుల వెంకన్నకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన అన్నా లెజినోవా సోమవారం ఉదయం ఆలయంలో,తిరుమలలో పూర్తిగా సాంప్రదాయాలు పాటించారు. అన్నదానం భవనంలో ఆమె శ్రీవారి చిత్రపటానికి హారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఆమె సాంప్రదాయ దుస్తులు ధరించి తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## మండువేసవిలో ఉరుములు, వడగళ్ల వాన

- ఘాట్‌లో ఈదురుగాలులు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వేసవిఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదై, సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నల్లటిమబ్బులు కమ్ముకుని ఉరుములతో వడగళ్ళవాన కురిసింది. పది నిమిషాలుపైగా తిరుమల, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. దీంతో ద్విచక్రవాహనాల్లో ఘాట్‌లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేసవిలో కాస్తఉపశమనం కలిగించేలా వాన కురిసింది. మళ్ళీ ఎప్పుడు వస్తావు వానా అంటూ భక్తులు



ఆలయం ముందు వేడుకున్నారు. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. బలమైన గాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డి, ఏపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, భారత ఫీల్డింగ్ కోచ్ టీం దిలీప్ శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కదంబవనంలో మంటలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి మండుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో ఉన్న కదంబవనంలో అగ్నిమంటలు వ్యాపించాయి. ఈ మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియకపోయినా ఆ ప్రాంతంలో భక్తులు ఎవరైనా అగ్గిపుల్లగీయడంగానీ, సిగరెట్‌ముక్క పడేయడం వల్ల జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, విజిలెన్స్



సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు.దీంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రాంతంలోని మార్గంలో భక్తులు కూడా సంచరిస్తుంటారు.

# డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల బాటలో నడుద్దాం

ఆయన స్ఫూర్తితో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ, లెనిన్ సెంటర్, డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ టక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం.. ఇలా ఒకటి రెండని కాదు ఎన్నో రంగాలకు చెందిన అంశాలపై లోతైన పరిశోధన చేసి, ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమున్న భారతదేశంలో ప్రజలందరూ మనమందరం భారతీయులం అనే ఐక్యతా భావనతో ముందుకెళ్తున్నారంటే అందుకు డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఔన్నత్యం కారణమని వివరించారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు.. ఇలా ఎన్నో విశిష్టతలకు నెలవు భారత రాజ్యాంగమని పేర్కొన్నారు.సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలి:.. సామాజిక అసమానతలను విద్యతో రూపుమాపవచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్ చేసిన మంచి ఆలోచనలు, ఆశయాల బాటలో యువత నడుస్తూ రాష్ట్రం, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్‌తో అనుబంధం, సంబంధమున్న ప్రాంతాలను పంచతీర్థగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, చైత్యభూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఎస్సీ గురుకులాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను, ప్రాజెక్ట్ సంకల్ప్ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు జేఈఈ, ఐఐటీ, సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో పాటు వివిధ ఆర్థిక సహాయ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు.



అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆయన జయంతిని నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. పోనకల్లు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన తిరిగి ప్రవేశపెడుతున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షమొందాలి!

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

## దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూద్రాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు.సోమవారం ఆశ్రమంలోని ప్రసంగాల వేదిక మీద ఆమె మాట్లాడుతూ గురువు అవసరాన్ని, ప్రాధాన్యతను వివరించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వద్దున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది.ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. మట్టిని మాణిక్యంగా అలాగే ఏమి తెలియని వ్యక్తిని మేధావిగా తీర్చి దిద్దే శక్తి ఒక్క గురువుకే ఉందని నంబూరు పీఠాధిపతి చంద్రకాళీమాతాజి అన్నారు. సోమవారం నాటి కార్యక్రమాలకు ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె గురువు గొప్పతనం గురించి వివరిస్తూ గురుబోధనలతో అజ్ఞాని విజ్ఞాని కాగలడన్నారు. గురువు అనుగ్రహం చేత ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తున్నాడని కానీ గురుబోధనల్లోని ఆధ్యాత్మిక చింతనను విస్మరిస్తున్నారన్నారు. మనల్ని పుట్టించిన భగవంతుని ఆరాధనను విస్తరిస్తున్నారు.

## అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**దొరవారిసత్రం ఏప్రిల్ 14 ప్రభాత వార్త.** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీదనమల్లి పంచాయితీ కె.పి.వి. కండ్రిగ గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రజల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహోన్నత వ్యక్తి ఆలోచనలలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు.అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల విభాగ అధ్యక్షు డు ఉన్నారు.

# భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య!

## విశాఖలో చోటుచేసుకున్న ఘటన..

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భర్త చేతిలో నిండు గర్భిణీని దారుణ హత్య..!!!విశాఖ మరో లో దారుణ ఘట!!అనుమానపు మనస్పర్థలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!!!నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులుమానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి.అనుమానం అనే పెను భూతంతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.నూరేళ్ల నిండకుండానే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు.ఇందులో ఆర్థిక సంబంధాలు కారణం కాగా మరికొన్ని వివాహేతర సంబంధాల కారణంగా కనిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్ల తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు.ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు.సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఇక వివరాల్లోకి వెళ్తే..అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీర్థర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డాడ జ్ఞానేశ్వర్2022 డిసెంబర్ 10గెడ్డాడ జ్ఞానేశ్వర్ పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీ లో వీరు నివాసం వుంటున్నారు.వాళ్ళింట్లో వీళ్ళిద్దరికి పెళ్లి అయినట్లు కానీ,ఆమె గర్భవతి అయినట్లు కానీ తెలీదు.ఇదిలావుండగాహాస్పిటల్ లో సోమవారం నాటికి డెలివరీ డేట్ కూడా ఇచ్చారు.రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాలిసి ఉంది.ఆదివారం ఎందుకు సోమవారం వెల్దామని భర్త నచ్చ చెప్పాడు.అయితే ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.జ్ఞానేశ్వర్ కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేది.ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిపై ఆమెకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి.వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలోచున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలించారు.ఇప్పటికే ఆమెకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీకరించినట్లు సమాచారం. పోలీసులు కూడా హత్య గా కేసు నమోదు చేశారు. గెడ్డాడ జ్ఞానేశ్వర్ కుసాగర్ నగర్ వ్యూ పాయింట్ లో రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు కూడా ఉన్నాయి.క్షణికావేశంలో తాను ఈ తప్పు చేశానని పోలీసుల ముందు అంగీకరించినట్లు తెలుస్తోంది.

వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# కాటేస్తున్న కల్తీ పాలు


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో కల్తీ రానురాను పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాల ల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ కల్తీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. కొందరు దళారులు, వ్యాపారులు లాభాలకోసం పప్పుదినుసులు, మసాలాలు, నిత్యావసర వస్తువుల సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో ఏకంగా కుళ్లిపోయిన మాంసం ఏకంగా క్వింటాళ్ల కొద్దీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డాయి. ఈ మాంసం కుళ్లిన వాసన రాకుండా వెనిగర్ లాంటివి చల్లి హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇది ఏనాటి నుంచో జరుగుతున్నట్లు సమాచారం. ఇక పాలల్లో కల్తీ అదుపు లేకుండాపోతున్నది. వాస్తవంగా కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లోనే తీసుకువచ్చినా అమలు విషయం అంతగా పట్టించుకునేవారే లేకుండాపోయారు. భారత్ ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం 1995లో నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం అన్నింటి కంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్నిదాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయిందనే చెప్పొచ్చు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పాలు, టీ తాగడం అలవాటు కావడంతో వినియోగం పెరుగుతున్నదనే చెప్పొచ్చు. పెరుగు, మజ్జిగా నిత్యం తీసుకోవడంతోపాటు పాలపదార్థాలతో తయారయ్యే స్వీట్ల వాడకం కూడా పెరిగిపోతున్నది. 2024లో విడుదలైన గృహవినియోగ వ్యయ సర్వే నివేదిక ప్రకారం పప్పులు, తృణధాన్యాల కంటే ఎక్కువ డబ్బును పాల కోసం ఖర్చు చేస్తున్నారు. కానీ వారు ఆశించిన మేరకు స్వచ్ఛమైనపాలు లభించడం లేదు. ముఖ్యంగా చిక్కగా ఉండే పాలంటే ఇష్టపడుతున్నారనే బలహీనతను సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు భారీఎత్తున కల్తీకి పాల్పడుతున్న విషయం తరచుగా బయట పడుతున్నది. గ్లూకోజ్ ద్రావణం, రవ్వ, ఎసిటిక్ ఆసిడ్ వంటివికలిపి నకిలీ పాలనుతయారు చేస్తున్న ముఠా ఒకటి హైదరాబాద్‌లో పట్టుబడింది. ప్రమాదకరమైన మాల్టోడెక్స్‌ట్రిన్, పామాయిల్‌ను పేస్ట్‌లా చేసి పాలల్లో కలిపి అమ్ముకుంటున్న కొందరు దళారులు రాయలసీమ ప్రాంతాల్లో పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో అమ్ముతున్న పాలల్లో కూడా కల్తీ భారీగానే జరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కల్తీ పాలతో ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన బాలబాలికలు అనేక రుగ్మతలకు గురవుతున్నారనే ఆందోళన వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయస్థానం ఈ దుర్మార్గాన్ని అణచివేసింది. తగిన మార్గ దర్శకాలను దాదాపు దశాబ్ద క్రితమే జారీ చేసింది. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కల్తీ రాయుళ్లకు జైలు శిక్షను ఆరునెలల నుంచి సంవత్సరానికి పెంచాలని సూచించింది. కల్తీపాలను సేవిస్తే అజీర్తి సమస్యలతో ప్రారంభమయ్యే కడుపు నొప్పితోపాటు మూత్ర పిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. అంతేకాదు రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందని కూడా వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని, ఇటీవల కాలంలో ప్రొటెన్‌ను పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి పాలద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నా యి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. అంతేకాదు మామూళ్ల కోసమో, అలక్ష్యంతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై కూడా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు.



బార్కర్

చదువుని మించిన ధనం అన్నది లేనే లేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజులలో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ముంబైలో ఎనిమిది ముఖ్యమైన రద్దీ ప్రదేశాలలో జరిగిన మారణహోమంలో ప్రధానసూత్రధారి అయిన తహవ్వుర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి భారత్‌కు రప్పించడం మన దౌత్యవిజయమేనని చెప్పాలి. ఆనాటి మారణహోమం మరువరానిది. నూటడెబ్బైమంది పైచిలుకు అమాయక ప్రజలప్రాణాలు పోగా వందలమంది గాయపడ్డారు. అజ్మల్ కసబ్ ఒక్కడే పట్టుబడ్డాడు. వీరంతా పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థకు చెందిన వారుగా చెప్పబడ్డారు. రాణా పాకిస్థాన్‌లో మిలిటరీ డాక్టరుట. ముంబై పేలుళ్ల అనంతరం అమెరికా పారిపోయి తలదాచుకున్నాడు. ప్రత్యేక విమానంలో అత్యంత భద్రత మధ్య రాణాను భారత్‌కు తీసుకువచ్చి తీహార్‌జైలుకు తరలించారు. మరి ఆ ఉగ్రవాదిని ఎందుకుభారత్ తీసుకోచ్చినట్టు? రాణాకు ప్రణాళికను రచించిన పాకిస్థాన్‌కు చెందిన అమెరికా ఉగ్రవాది డేవిడ్ హెడ్లీని భారత్‌కు రప్పించే ప్రయత్నం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో సమస్యలు

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్యలను, వసతి సౌకర్యాలను, తెలంగాణ రాష్ట్రట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన మంత్రి చొరవతీసుకొని ఎక్కడసాంక్షన్ అయిన డిగ్రీ కళాశాలను అక్కడనే నడపాలి. సాంక్షన్ ఒకచోట క్లాసులు జరిగేది మరొకచోట ఉండకూడదు. ఈవిధానం వలన పిల్లలు సాంకేతిక ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఎక్కడ సాంక్షన్ అయిన కళాశాలలో అక్కడే ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## అసమానతలకు ఆలవాలం ఉపాధి హామీ

ఉపాధి హామీపథకం పౌరుల కనీసహక్కుగా రూపొందించబడిన ఈపథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధిహామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండాఉన్నది. రాష్ట్రఅవసరాలకు అనుగుణంగా పనుల ను ఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములుతెలంగాణలో అయిదు శాతం వరకు ఉన్నాయి. ప్రతి రైతుకు చేపల చెరువులు అవసరం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

## హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనం చేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది. 117 రద్దు చేసి హైస్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2తరగతులను కూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వం విలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోకి 3,4,5 తరగతులను వెనక్కి పంపాలి. 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ఉంచాలి. 1,2 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది. విద్యాశాఖ మంత్రి దృష్టికి చేరాలని ముఖ్యమంత్రిగారి దృష్టిని చేరాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ద్వారా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనేక ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడంవలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. కొంతమంది పుట్టిన తారీఖునుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలు చేశారు. స్కూల్ అసిస్టెంట్లుగా చేసిన ఆకాలాన్ని పరిగణలో తీసుకొని స్కూల్ అసిస్టెంట్ సీని యారిటీకి నోషనల్గా దాన్నికలిపి హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇవ్వాలి.

- వీరగంట భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు చేయొద్దు

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగుభాషను మనం మరుగునపడేస్తున్నాం. ఇదంతా భాష మీదున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్ధిపేట

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)


# పబ్లిక్ సర్వెంట్లలో జవాబుదారీ అవసరం!

**ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వశాఖ అధికారి అయినా, ఏస్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏచట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలుచేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి.**



డి.వి.లక్ష్మీనారాయణ

పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం చేయకుండా నిరోధించటానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టంలోను, నేర విచారణా చట్టంలో ఇంకా ఇతర చట్టాలలో దుర్వినియోగం అవుతున్న నిబంధనలను రద్దు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా గానిఇంకా పాత, కొత్త భూసమస్యలు ఇతర సమస్యల పరిష్కారంకోసం నిత్యం బాధితులు పెద్ద సంఖ్యలో గుంపులుగా తిరునాళ్ల మాదిరి ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్ఎలను, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వారు సదరు అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. వీళ్ల స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సిన అంశాలలో మాత్రమే సహజంగా బాధితులు కొద్ది సంఖ్యలో వీళ్లదగ్గరకు రావాలి. కాని తద్విరుద్ధంగా ప్రతి చిన్న సమస్య నుండి పరువు మర్యాదల అంశాలతోసహా జీవన్మరణ సమస్యలదాకా మంత్రులు, పబ్లిక్ సర్వెంట్లు, రాజకీయ ప్రముఖుల వద్ద తిరునాళ్ల మాదిరి గుంపులుగా బాధితులు గంటల తరబడి క్యూలో నిల్చుని మొరపెట్టుకుంటున్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి చిన్నపనికి సైతం తరచుగా చట్టాలు కనుమరుగై రాజకీయ జోక్యం, పనిభారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. అన్నిప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, ఆర్థిక వనరుల కొరత పట్టిపీడిస్తున్నాయి. అయితే సిబ్బంది అధికారుల కొరత ఉంటే అందించేసేవలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతుంది. అంతేకాని అవినీతి, అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం ఎందుకు జరుగుతుంది? ఇక గత్యంతరం లేక న్యాయభిక్ష కోసం దిగువ కోర్టు నుండి రాష్ట్ర దేశఉన్నత న్యాయస్థానాల వరకువేలు, లక్షల సంఖ్యలో నిరీక్షిస్తున్నారు. న్యాయస్థానాలపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితోనే ప్రభుత్వ సేవకుల పరువు ప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. ఫలితంగా పలువురు పబ్లిక్ సర్వెంట్లు ప్రజాసేవకులుగా కాకుండా ప్రజా పెత్తందార్లుగా కొనసాగుతున్నారని బాధితుల ఆవేదనగా ఉంది. ఇక అసలు పబ్లిక్ సర్వెంట్ల అవినీతికి రాచమార్గాలు ఎలా ఉంటాయంటే మొదటిది ఒక వ్యక్తి తను చట్ట విరుద్ధంగా ఆర్థికపరంగా ఇతరత్రా ప్రయోజనం పొంది అందుకు సహకరించిన పబ్లిక్‌సర్వెంటుకి లభించిన ప్రయోజనంలో లంచం రూపంలో వాటా ఇవ్వటం, ఈ విషయంలో అటు లబ్ధిదారుకి ఇటు వబ్లిక్ సర్వెంట్కి ఇద్దరికి ఉభయతారకంగా ప్రయోజనమే కాబట్టి ఎవరికీ అభ్యతరంఉండదు. ఇక రెండవది మరొక వ్యక్తి చట్టం పరిధిలో ప్రభుత్వ సేవ లభించటం లేక సమస్య/ ఫిర్యాదు పరిష్కారం కావటం కోసం పబ్లిక్ సర్వెంట్లకి ప్రతిఫలం ముట్టచెప్పటం. ఇది తప్పనిసరి తద్దినంలా తయారయింది. ప్రతిఫలం అందకపోతే సంవత్సరాలు గడిచినా అతీగతి ఉండదు. కొన్ని సందర్భాలలో అసలు పనికాదు. ఆపరిస్థితిలో మనం కోర్టు ద్వారా న్యాయం పొందాలంటే ఖర్చులు సుమారు ఒక లక్ష దాక ఖర్చుకావచ్చు. అదే పబ్లిక్ సర్వెంట్‌కి కోర్టు ఖర్చులో సగంఇస్తే పనితేలిగ్గా అయిపోతుంది. న్యాయపోరాటంతో అయ్యే ఖర్చులు లెక్కవేసుకుంటే లంచం ఇవ్వటమే తక్కువ ఖర్చు. ఇక పబ్లిక్ సర్వెంట్‌లు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడుతున్నారని, ఇంకా తమ అర్జీలు లేక సమస్యలు సంవత్సరాలుగా పరిష్కారం చేయటంలేదని



వేలు, లక్షలలో బాధితులు కనిపించని దేవుళ్లందరికి కనిపించిన ప్రతి పబ్లిక్ సర్వెంట్కి మొరపెట్టుకుంటున్నారు. అందుకు కారణం పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనల కవచాలు. ఈ రక్షణ కవచాలు ధరించి ఒక శాతంగా ఉన్న పబ్లిక్ సర్వెంట్లు 99 శాతంగా ఉన్న ప్రభుత్వ సేవలు పొందే అర్జిదారులు/ తమ సమస్యల పరిష్కారం కోరేఫిర్యాదుదారులను శాసిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేధిస్తున్నారు. చట్టాలను నిర్వీర్యం లేక దుర్వినియోగంచేసి కష్ట, నష్టాలకు గురిచేస్తున్నారు. వేధింపులకు గురవుతారనే అనుమానంతో రక్షణ పేరుతో ఒక శాతం పబ్లిక్ సర్వెంట్లకి 99శాతం ప్రజలను బలిచేయటం న్యాయం కాదు. మనలను పరిపాలించిన తెల్లదొరలు భారతీయులను అన్ని విధాల అణగదొక్కటానికి అప్పట్లో ఉన్నతాధికారులుగా ఎక్కువ తెల్లదొరలే కాబట్టి పబ్లిక్ సర్వెంట్లకి ప్రజలపై అపరిమిత అధికారాలు ఇచ్చారు. పబ్లిక్ సర్వెంట్లకి పరిమిత అధికారాలు ఉండాలి. అంతేకాని ప్రశ్నించటానికి వీలులేని అధికారాలు దేనికి? ప్రజాస్వామ్య దేశమని మనం గర్వంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఇంకా పబ్లిక్ సర్వెంట్లకి నిరంకుశ అధికారాలు కొనసాగటం దురదృష్టకరం. పబ్లిక్ సర్వెంట్లకి ఆరక్షణ నిబంధనలు లేకపోతే కేసుల భయంతో పబ్లిక్ సర్వెంట్లు నిర్భయంగా విధులు నిర్వహించలేరని ఒక వాదనగా ఉంది. ఆ వాదన ఏమాత్రం సమర్థనీయం కాదు. ఎందుకంటే ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలుంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులుపెట్టే బాపతుసామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్ల అందుబాటులోఉంటాయి. కాబట్టి వెంటనే నిరూపించి బయటపడటం పెద్ద కష్టం ఏమికాదు. అదే పబ్లిక్ సర్వెంట్ చట్ట దుర్వినియోగం లేక నిర్వీర్యం నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి అసాధ్యం. సంఘటిత పబ్లిక్ సర్వెంట్స్‌ని అసంఘటిత సామాన్య బాధితులు ఎదుర్కోలేరు. ఒక సామాన్య పౌరుని విషయంలో సైతం ఏచట్టాన్ని నిర్వీర్యం చేసినా లేక దుర్వినియోగం చేసినా కేసుల్లో ఇరుక్కుని బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితివస్తే అధికారంలో ఏపార్టీ ఉన్నా గాని పబ్లిక్ సర్వెంట్లు చట్టాలకి అనుగుణంగా మాత్రమే విధులు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు కాబట్టే సామాన్య ప్రజానీకం జీవశ్ఛవాల మాదిరి భారంగా బ్రతుకు లీడుస్తున్నారు. ఈ దుస్థితిలో అధికారబలం, మందిబలం, ధనబలం, ఏదోకటి ఉన్నవాళ్లకి ఏదైనా సమస్యవస్తే వాళ్లకి అందుబాటులో ఉన్న అధికారంతో, మంది మార్బలంతో లేకపోతే గోతాలతో డబ్బు గుమ్మరించి ఏదోవిధంగా పరిష్కారం చేసుకుంటారు. అదే పైన తెల్పిన త్రివిధ బలాలలో ఏ ఒక్కటిలేని రెక్కాడితేకాని డొక్కాడని పేదలకి, లేక కనీస అవసరాలు మినహా పెద్ద ఖర్చులు వస్తే తట్టుకోలేని మధ్య తరగతి ప్రజానీకానికి ఏ చిన్న సమస్య ఎదురైనా పెద్ద గండంగా పరిణమిస్తుంది. అయితే అలాంటి వారికి ప్రభుత్వ కార్యాలయాలలో, న్యాయస్థానాలతో అవసరం ఎందుకు వస్తుంది అనే ప్రశ్న ఉదయించవచ్చు. బీదవారికి సమస్యలు ఏమి ఉండవు అనుకోటానికి వీలులేదు. అసలు పేదరికమే ఒక పెద్దసమస్య. దానికి అనుబంధంగా అనేక సమస్యలు కొలువుతీరి ఉంటాయి. అప్పుడు సమస్యలు భరించలేక, అన్యాయాన్ని ఎదుర్కోలేక న్యాయాన్ని కొనలేక(అంటేన్యాయ పోరాటానికి అయ్యే ఖర్చులు భరించలేక) 'ఓ కాలమా నీకిది న్యాయమా?' అని ప్రశ్నిస్తూ 'కరుణలేని కాలం కసిరి కాటు వేసే బ్రతుకే రగిలే చితి అయిపోయే' అని తీవ్ర మానసిక వేదనతో దుఖించే దీనులను అదుకోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కాదా. అందువలన ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా అధికారులపై శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వ శాఖ అధికారి అయినా, ఏ స్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏ చట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలు చేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి. ●

# పేపర్ లీక్ బంగారు భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు!

బుగ్గన మధుసూదనరెడ్డి

పేపర్ లీక్ వ్యవహారం అనేది ఈ రోజుదికాదు గతంలో సైతం పలు సందర్భాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో ఈ పేపర్ లీక్ వ్యవహారం ఆటలాడుకున్న విషయం మనందరికీ విధితమే. ముఖ్యంగా పేపర్ లీక్ జరిగే అవకాశం ఏ మాత్రం జరుగని రీతిలో సాంకేతికంగా మనం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికి ఈ సమాజంలో లాలూచి పడే వ్యక్తులు ఏదో ఒక మూలాన ఉండటం వలన ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో పబ్లిక్ పరీక్షల సమయాన ఏదేని సబ్జెక్టుకు సంబంధించి ఈ పేపర్ లీక్ ఉదంతం సంభవిస్తూ బాగా కష్టపడి చదివే విద్యార్థులు నోట్లో మట్టికొట్టేలా ఈ అనారోగ్య వాతావరణం పొడచూపుతుండటం నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం. ఇందుకు ప్రధాన కారణం ఈ సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా బాగా పలుకుబడి వున్న వ్యక్తుల అండదండలతో దానికి సంబంధించిన శాఖలో పనిచేసే వ్యక్తులు డబ్బుకు ఆశపడి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే రీతిలో వ్యవహారిస్తూ మన భారతదేశ విద్యావ్యవస్థకే, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారి ఉనికినే భ్రష్టుపట్టించేలా వ్యవహరించే వారి తీరుతెన్నులు ఈ ప్రజాస్వామ్యనికి సంబంధించి ఓ సిగ్గుచేటైన, హేయమైన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతంఈ మధ్యనే లీక్ వ్యవహారం ఒకటి బయటకు రావడం ఒక పెను సంచలనానికి కారణభూతమైంది. కనీసం తరచుగా సంభవిస్తున్న ఈ చేదు అనుభవాలను దృష్టిలోపెట్టుకొని అయిన విద్యాశాఖకు చెందిన వారుగాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు వారిలో ఎవరైనాగాని లేక ఆయా శాఖకుచెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి అనారోగ్య, అనాగరిక రీతిలో ఒకవేళ కాసులకు కక్కృతిపడి మరీ ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పాలుపంచుకుంటే మాత్రం అంతకు మించిన పాపం వారికి మరొకటి ఉండదు. ఎందుకంటే పబ్లిక్ పరీక్షల సమయాన ఈ పేపర్‌లీక్ ఉదంతాలు బయటకు పొక్కితేమాత్రం అనవసరంగా బాగా చదువుకునే విద్యార్థుల, సరస్వతిపుత్రుల ప్రిపరేషన పై అది తీవ్రప్రభావం చూపి వారి చదువు అటకెక్కే ప్రమాదం సైతం బాగాపొంచి ఉంటుంది. ఎలాగంటే బాగా డబ్బు, పలుకుబడి ఉండి విద్య సరిగా అబ్బని విద్యార్థుల కోసం ఇలాంటి చట్టవిరుద్ధమైన పేపర్ లీక్‌కు ఎవరైనా ఉపక్రమిస్తే ఎంతైనాఅది బాగా చదువులో ముందుండే వేలాది మంది విద్యార్థుల మెడకు కచ్చితంగా ఒక ఉరి కంభం, ఒక ఉరి కొయ్యను బిగించడం క్రిందకు వస్తుంది తప్ప మరొకటి కాదు. ఏదిఏమైన మన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయా విద్యాశాఖ మాత్యులు, ఆయా రంగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు పెద్దలు ఈ పేపర్ లీక్‌వ్యవహారం విషయంలో మరోసారి ఎంతమాత్రం తప్పుదొర్లకుండాచట్టరీత్యా అత్యంత కఠి నంగా వ్యవహారించాల్సిన గురుతర బాధ్యత వారందరిపై ఎంతైనావుంది. ఏమైనా తరచుగాసంభవిస్తున్న ఈ పేపర్ లీక్ వ్యవహారం మన భారతదేశ విద్యావ్యవస్థకే ఒక మాయ ని మచ్చ వంటిది. ఒక విధంగా ఈఅనారోగ్య వాతావరణం పొడచూపడం అనేది మన విద్యావ్యవస్థ కీర్తి, ప్రతిష్టలకే కచ్చితంగా మసక బార్చే వ్యవహారం ఈ పేపర్ లీక్ ఉదం తం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అన్నింటికి మించి మున్ముందు రాబోయే అకాడమిక్ సంవత్సరం లోనై నా ఈ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో విద్యావ్యవస్థకు ఇలాంటి అప్రతిష్టతెచ్చే ఈ పేపర్ లీక్ వ్యవహారం తలెత్తకుండా విద్యార్థుల భవిత అధోగతి పాలు కాకుండా చట్టరీత్యా చాలా కఠినచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర విద్యాశాఖ వారిపై, పబ్లిక్ పరీక్షలు నిర్వహించేబోర్డు అధికారులపై ఎంతైనా వుంది. రేపటి మన భారతదేశ అభివృద్ధిలో పాలుపంచుకో బోయే సరస్వతి జ్ఞానపుత్రుల జీవితాలు మున్ముందు ఉజ్వలంగా మరో పది కాలాల పాటు దిగ్విజయంగా వర్ధిల్లాలి. ●

# పాత స్నేహానికి కొత్త పొత్తు పొడుపు

అప్పన్న గొనప

తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపిరి పోస్తున్న బిజెపి - అన్నాడీఎంకే పొత్తు 2026 ఎన్నికలను కేంద్రంగా చేసుకొని భారత రాజకీయ రంగస్థలంపై తన ప్రభావాన్ని చూపించబోతుంది. గతంలో విడిపోయిన ఈ రెండుపార్టీలు మళ్లీ చేతులు కలిపిన విషయం ద్వారా, ఒక రాష్ట్ర రాజకీయ పునర్నిర్మాణానికి వేదిక సిద్ధమవుతోంది. ఈ పొత్తు వెనుక ఉన్న వ్యూహాలు, బిజెపికి దక్షిణ భారతంలో పట్టు సాధించే ప్రణాళికలు, అన్నాడీఎంకేకు ప్రజాధారణ పునః స్థాపన లక్ష్యాలు మొదలైన అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. 2019-2021 ఎన్నికల నాటికే బిజెపి - అన్నాడీఎంకె పొత్తు తెగిపోయింది. జయలలిత మృతితో అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించింది. మోడీ షా జంట బిజెపిని జాతీయ స్థాయిలో బలంగా తీర్చిదిద్దుతున్న వేళ, తమిళనాడు మాత్రం ఎప్పటికీ ఆ పార్టీకి అజేయంగా మిగిలింది. గతంలో రాజనీతి గతంగా జరిగిన విభేదాలు, బిజెపికి వ్యతిరేకంగా ఉన్న తమిళ జాతీయతా భావాలు అన్నాడీఎంకెను తొలగించాయి. కానీ ఇప్పుడు, రాష్ట్రంలో డిఎంకెకు వ్యతిరేకంగా ఏర్పడిన అసంతృప్తిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఈ పొత్తు తిరిగి రూపొందించబడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, దేశంలో విపక్షాలు గందరగోళ స్థితిలో ఉన్నాయి. ఈ ఫలితాలు తమిళనాడు పార్టీలను కొత్త దారిలో నడిపించాయి. డిఎంకెకు వ్యతిరేకంగా ఒక కూటమి అవసరం ఏర్పడింది. దాంతో అన్నాడీఎంకె, బిజెపి కలిసి తిరిగి సమరశంఖం మోగించాయి. ఇక్కడ ప్రధానంగా మోడీకి వ్యతిరేకంగా ఓటింగ్" అనే భావన కన్నా 'డిఎంకెకు వ్యతిరేకంగా' ఓటింగ్‌ను మలచే ప్రయత్నం బిజెపి చేసింది. ఇది బిజెపి దక్షిణ రాజకీయ వ్యూహాలలో ఒక కీలక దశగా నిలుస్తోంది. తాజాగా నాగేంద్రన్‌ను తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించిన నిర్ణయం వ్యూహాత్మకంగా ఉంది. మద్దతుదారుల్ని ఆకర్షించే నాయకత్వానికి ఆయన అనుగుణంగా ఉండటమే కాదు, తమిళ సంస్కృతి, ఆత్మగౌరవ భావనకు దగ్గరగా ఉండే విధంగా పార్టీని మలచాలనే బిజెపి లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అతి సంప్రదాయవాదాన్ని తక్కువ చేసి, ప్రాంతీయతను ఎక్కువగా ప్రదర్శిస్తూ పార్టీ ప్రజల మధ్యకి వెళుతోంది. అన్నాడీఎంకె బలహీనంగా మారిన నేపథ్యాన్ని అన్వయించుకొని పార్టీ మళ్లీ బలపడాలంటే కేంద్రం మద్దతు అవసరమని అర్థం చేసుకుంది. రాష్ట్రంలో డిఎంకె పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని బిజెపితో కలిసే వ్యూహం ద్వారా తమను తిరిగి ప్రజల ఆప్షన్"గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అదే సమయంలో బిజెపి



కూడా అన్నాడీఎంకె మద్దతు లేకుండా రాష్ట్రంలో భవిష్యత్తు లేదు అనే విషయం గుర్తించి పొత్తుకు సిద్ధమైంది. తమిళనాడు ఓటింగ్‌లో 70శాతం పైగా ఓటుబ్యాంక్ ద్రవిడ్ పార్టీలు, ముఖ్యంగా డిఎంకె, అన్నాడీఎంకె మధ్య ఉండేది. బిజెపి ఓటువాటా ఇప్పటికీ 5-10శాతం మధ్యేఉంది. కానీ మద్దతు నెమ్మదిగా పెరుగుతుంది. మతపరమైన అంశాలను అధికంగా ఉపయోగించకుండా, అభివృద్ధి, యువత ఆశయాలపై దృష్టి పెట్టడం ద్వారా బిజెపి తన ఆధారం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇది రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు. డిఎంకె నాయకత్వం పట్ల అసంతృప్తి ఉన్న ప్రాంతాల్లో బిజెపి -అన్నాడీఎంకె కూటమి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి, ధరల పెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు పెరుగుతున్నాయి. మత ప్రాతిపదికపై కాకుండా సామాజిక విధానాల ప్రాతిపదికపై ఈ కూటమి ప్రజలకు ఓటింగ్ ఆప్షన్ ఇవ్వగలదా అన్నదే ప్రశ్న. భారతదేశంలోని ప్రస్తుత రాజకీయం 'ఆలయ్ గేట్ - ప్రగతి గేట్'గా విభజించబడింది. ఇందులో 'ఆలయ్ గేట్' అంటే మతపరమైన నినాదాలు, ఆలయ రాజకీయాలు, హిందూత్వ సిద్ధాంతాలకు మద్దతుగా ఉన్న రాజకీయ సంస్కృతిని సూచిస్తుంది. ఇది ప్రధానంగా బిజెపి ఉపయోగించే ప్రజాకర్షణ వ్యూహాలపై ఆధారపడిన భావన. మరోవైపు 'ప్రగతి గేట్' అనేది అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక సంక్షేమం వంటి అంశాల చుట్టూ తిరిగే విధానాన్ని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా బిజెపి ప్రస్తుత ప్రచారంలో అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్నామని చెప్పేకోణం. ఈ రెండు దేశవ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకదానిలో మతపరమైన ఐక్యతకు ప్రాధాన్యం ఉంటే, మరొకదానిలో ఆర్థిక పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. తమిళనాడులో బిజెపి ఈ రెండింటినీ సమపాళ్లలో మిళితం చేయాలని ప్రయత్నిస్తోంది. మతఛాయలు మితంగా ఉంచి, అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్న వ్యూహమే ఈ పొత్తు లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పొత్తును ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలంటే మీడియా, సోషల్ మీడియా వేదికల్లో బ్రాండ్ నిర్మాణం చాలాకీలకం. మోడీకి తమిళంలో సానుకూల ముద్ర ఏర్పడాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్కృతి, భాష, ప్రాంతీయ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలి. ఇదిఅన్నాడీఎంకెకు బలంగా ఉండే ఓటర్ల మధ్య బిజెపికి మార్గం కల్పిస్తుంది. ఈ పొత్తు తుది ఫలితాలు తమిళ ఓటర్ల చేతుల్లోనే ఉన్నాయి. వాళ్ల ఆశలు, బాధలు, అభిప్రాయాలే రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఈ కూటమి ఒక కొత్త రాజకీయ సమీకరణంగా ఏర్పడి, తమిళనాడు రాజకీయాలేకాకుండా జాతీయ రాజకీయాలకూ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఈ పొత్తు నిలబడాలంటే నమ్మకాన్ని కాపాడుకోవాలి, ప్రజల దైనందిన సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఇది ఒక శాశ్వతమైన మార్గంగా నిలుస్తుంది. ●

# అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లే..

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ శత్రువులంటూ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మోదీ సర్కార్‌లో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఆయన వారసత్వంపై ఎప్పుడూ పెదవి విరిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్ కారణమని, ఆ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారని ఖర్గే తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం ఆశయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని హర్యానాలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తిప్పికొట్టారు. అసలు అంబేద్కర్ సూత్రాలను మోదీ ఎప్పుడు అవలంబించారు? అని ఖర్గే ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని అన్నారు. ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వలేదని, బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ మహర్ సమాజానికి చెందిన వాడని, అంటరాని వాడని అన్నట్లు తెలిపారు. 2 సంవత్సరాల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. అందులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనేది మా డిమాండ్. అదే మా లక్ష్యం. దీని కోసం మేం చాలా కాలంగా పోరాడుతున్నాం. కానీ మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అహ్మదాబాద్ సమావేశంలో ఆ విషయంపై ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాం అని ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగం పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంత వరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కులగణన కోసం కాంగ్రెస్ తన గళం వినిపిస్తోంది అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.



# నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు

## బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌కు హసీనా హెచ్చరిక

**ఢాకా, ఏప్రిల్ 14:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. 'బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీలీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి' అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పేరోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలుచేస్తా' అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతోపాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంటు జారీ అయింది.

# టారిఫ్‌ల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు

## చైనాకైతే రాయితీ ప్రసక్తే లేదు:డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా టారిఫ్‌ల నుంచి ఏ దేశానికి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగేసి చెప్పారు. మరీ ముఖ్యంగా చైనాకు ఎటువంటి రాయితీ లభించదని తేల్చేశారు. తన కఠిన వాణిజ్య విధానాన్ని ఆయన ఆదివారం పునరుద్ఘాటించారు. 'మా నుంచి అసంబద్ధమైన వాణిజ్య మిగులు, నాన్ మానిటరీ టారిఫ్ అడ్డంకులు సృష్టించిన ఏ దేశానికి మినహాయింపు లభించదు. ముఖ్యంగా చైనాకు రాదు. ఆ దేశం మాతో దారుణంగా వ్యవహరించింది. శుక్రవారం టారిఫ్ మినహాయింపు ప్రకటించలేదు. ఆ ఉత్పత్తులు 20 శాతం ఫెంటనిల్ పన్ను పరిధిలోకి వస్తాయి. అవి కేవలం ప్రత్యేకమైన టారిఫ్ బకెట్‌లోకి మారాయి. తప్పుడు వార్తలు రాసేవారికి ఇది తెలుసు కానీ, వారు దీనిని రిపోర్టు చేయరు. రానున్న నేషనల్ టారిఫ్ ఇన్వెస్టిగేషన్‌లో సెమికండెక్టర్లు, మొత్తం ఎలక్ట్రానిక్ సామగ్రిని పరిశీలిస్తున్నాం. దీనిని బట్టి దేశీయంగా వీటిని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తేలింది. అప్పుడే మనం చైనా చేతిలో బందీగా మారకుండా ఉంటాం. ఆ దేశం అమెరికా ప్రజల శక్తిని దెబ్బతీయడానికి ఉన్న ప్రతీ అవకాశాన్ని వాడుకొంటోంది. దానిని కొనసాగనీయం. ఆ రోజులు ముగిశాయి. అమెరికా స్వర్ణయుగం మొదలైంది. భవిష్యత్తులో పన్ను, నియంత్రణల్లో భారీ మొత్తం మినహాయింపులు లభించనున్నాయి. మన దేశంలోని వస్తువులు తయారుచేసి గతంలో ఇతర దేశాలు ముఖ్యంగా చైనా మనతో ఎలా వ్యవహరించిందో మనం కూడా అలానే చేద్దాం. చివరిగా చెప్పేదేంటంటే మన దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత పెద్దది, మెరుగైంది, బలమైందిగా మార్చనున్నాం. మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

**మరిన్ని టారిఫ్‌లు:** ఇక అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆదివారం మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులపై ట్రంప్ కార్యవర్గం ఇచ్చిన మినహాయింపులు తాత్కాలికమైనవే అన్నారు. రెండు నెలల్లోపు ప్రకటించనున్న సెమీకండక్టర్ టారిఫ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. వాటి ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా వాటిపై దృష్టి పెట్టనున్నామన్నారు. 'మాకు సెమీకండక్టర్లు, చిప్స్, ఫ్లాట్ ప్యానల్స్ అవసరం. అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఉంది. మాకు అవసరమైన అన్ని వస్తువుల కోసం మేము ఆగ్నేయాసియాపై ఆధారపడదల్చుకోలేదు. అందుకే వారిని ప్రతీకార పన్నుల నుంచి మినహాయించి.. సెమీకండక్టర్ పన్నుల పరిధిలోకి తీసుకొద్దామని ట్రంప్ అంటున్నారు' అని లుట్నిక్ వెల్లడించారు.

## ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను కాల్చిచంపిన యువకుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికాలో డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను ఓ యువకుడు(17) దారుణంగా కాల్చి చంపిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడని తెలిపింది. అందుకోసం డబ్బులు ఇవ్వట్లేదనే తల్లిదండ్రులపై దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో అధికారులు వెల్లడించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికితా క్యాసప్ అనే కుర్రాడు, ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్డ్ మేయర్‌ను తన నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చాడు. అనంతరం వారిద్దరూ మృతిచెందారు. ఆ తర్వాత వారి మృతదేహాలతో పాటే నివసించాడు. అనంతరం 14వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్ తదితర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి పరారయ్యాడు. ఘటన జరిగిన కొద్ది రోజులకు నిందితుడి ఇంటి ఈ నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి చూడగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మార్చిలో కాన్సస్‌లో నిందితుడు నికితాను అరెస్టు చేశారు పోలీసులు. అనంతరం తమదైన శైలిలో విచారించగా నిందితుడి గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఆర్థిక అవసరాలు, స్వేచ్ఛకోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు వెల్లడైంది. అంతేకాకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు నికితా కుట్ర చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అయితే, నిందితుడు పన్నిన దారుణమైన ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడం వల్లనే వారిని నికితా చంపేసినట్లు తెలిసింది. వారిని చంపిన తర్వాత ఆ నిందితుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడని దర్యాప్తులో తెలిపింది. అధ్యక్షుడిని అంతమొందించే ప్లాన్ ఓ రష్యా వ్యక్తితో కలిసి నిందితుడు వేసినట్లు తెలుస్తోంది. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడిని చంపేసిన తర్వాత ఉక్రెయిన్ పారిపోవాలని నిందితుడు ప్లాన్ వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంచలన కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.



## ట్రంప్‌కు షాకిచ్చిన చైనా

### ప్రధాన ఖనిజాల ఎగుమతులు నిలిపివేసిన డ్రాగన్

**బీజింగ్, ఏప్రిల్ 14:** అమెరికా చైనాలమధ్య ట్రేడ్ వార్ మరింత తీవ్రం అయింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతిచేయడం చైనా నిలిపివేసింది. దీనితో పశ్చిమదేశాల్లో ఆయుధాలు ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలు చైనా రూపొందిస్తోంది. అప్పటివరకూ చైనా పోర్టులనుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపవేసారు. ట్రంప్ ప్రారంబించిన వాణిజ్యయుద్ధానికి ప్రతిస్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 90 శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఈనెల 2 నుంచి చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం ట్యారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. వీటినికాకుండా పర్మనెంట్ మాగ్నెట్లు ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేసారు. ఈ లోటును భర్తీచేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముందిరితే ఇలాంటి చర్యలుచేపడతామని చైనా ఎప్పటినుంచో చెపుతోంది.



## అయ్యప్ప బంగారులాకెట్లు పంపిణీ ప్రారంభం

### మొదటి లాకెట్ ఆంధ్రప్రదేశ్ భక్తుడికే..

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** అయ్యప్ప రూపంలో ఉన్న బంగారు లాకెట్ల పంపిణీ సోమవారం విషు పర్వదినం సందర్భంగా ప్రారంభించింది. శబరిమల ఆలయం గర్భ గుడిలో ఉంచి పూజించిన బంగారు లాకెట్ల పంపిణీని కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రారంభించారు. దీంతో చాలాకాలంగా ఉన్న అయ్యప్ప భక్తుల డిమాండ్ నేరవేరిందని బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మంత్రి వాసవన్ మొదటి లాకెట్ అందజేశారు. ఆ తరువాత శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరు, టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్, బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ మిగిలిన భక్తులకు లాకెట్లను పంపిణీ చేశారు. అయ్యప్ప లాకెట్లను 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాములలో సైజుల్లో తయారు చేసినట్లు టీడీబీ తెలిపింది. 2గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300గా నిర్ణయించారు. 4గ్రాముల లాకెట్ ధర రూ.38,600, 8గ్రాముల బరువున్న బంగారు లాకెట్ ధర రూ.77,200 అని టీడీబీ తెలిపింది. బుకింగ్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే మొత్తం 100 మంది భక్తులు లాకెట్లను బుక్ చేసుకున్నారని టీడీబీ ప్రకటనలో పేర్కొం ది. అయ్యప్ప భక్తులు ఈ బంగారు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు ఇంతకుముందు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వోమ్ పరిపాలనా కార్యా లయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవ చ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భ గుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలాచేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. మలయాళ క్యాలెండర్‌ప్రకారంసంవత్సరంలోని తొలి మాసం పేరు మెడమ్. ఈ నెలలోని మొదటి రోజే విషు. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది.

# వక్ఫ్ ఆందోళనలతో ముర్షిదాబాద్‌లో భయం..భయం!



**ముర్షిదాబాద్, ఏప్రిల్ 14:** వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు తీలీనీ బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు. 400 కుటుంబాలు పక్క జిల్లాకు ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలి వెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్‌లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకొని మాల్దా జిల్లాలోని బైస్నాబ్‌నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు. ఓ వర్గంపై క్రమంగా తప్పుకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఛౌదురీ ఖాన్ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

# అరేబియా తీరంలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**అహ్మదాబాద్, ఏప్రిల్ 14:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీజీ డేరింగ్ ఆపరేషన్ చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్‌తో కలిసి రూ.1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఐసీజీ అధికారులు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మెథాంఫెటమైన్ గా అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తును ఏటీఎస్‌కు అప్పగించారు. కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, స్మగ్లర్ల కార్యకలాపాలపై ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 1213 అర్ధరాత్రి గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఏటీఎస్‌తో కలిసి ఆపరేషన్ చేపట్టింది ఐసీజీ. బోటుపై వెళ్తున్న స్మగ్లర్లను చీకట్లో కోస్ట్‌గార్డ్ నౌక వెంటాడింది. తమ వైపు సమీపిస్తున్న ఐసీజీ నౌకను చూసిన స్మగ్లర్లు డ్రగ్స్‌ను సుముద్రంలో పారేసి ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌ను దాటి వెళ్లిపోయారు. అయితే, స్మగ్లర్ల బోట్‌ను గుర్తించే సరికి అది ఐఎమ్‌బీఎల్‌కు సమీ పంలో ఉందని, అందుకే వారు తప్పించుకునేం దుకు అవకాశం ఏర్పడిందని కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఆ తర్వాత కోస్ట్ గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగి అత్యంత ప్రతికూల, చీకటి వాతావరణంలో డ్రగ్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశాయని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం సీజ్ చేసిన మెటీరియల్‌ను ఐసీజీ ద్వారా పోరు బందర్‌కు తరలించినట్లు పేర్కొంది.

ఇటీవలి కొన్నేళ్లలో ఐసీజీ, ఏటీఎస్ 13 విజయవం తమైన ఆపరేషన్లలో భాగమయ్యాయని వెల్లడించింది. గతేడాది నంబర్‌లో కూడా ఐసీజీ భారీ అపరేషన్ చేపట్టింది. అండమాన్ నికోబార్ తీరంలో కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. ఫిషింగ్ బోటు నుంచి ఆరు టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం ఇదే తొలిసారి. 6,000 కిలోల మెథాంఫెటమిన్‌నుతరలిస్తున్న బోటును సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల రూపాయల విలువ చేసే మెథాం ఫెటమిన్‌ను 2కిలోల చొప్పున 3 వేల ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 23న కోస్ట్ గార్డ్ డోర్నియర్ విమానం పైలట్ సాధారణ పెట్రోలింగ్‌లో ఉన్నప్పుడు, పోర్ట్ బ్లెయిర్ నుంచి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారెన్ ద్వీపంలో ఒక ఫిషింగ్ బోటు అనుమానాస్పద కదలికను గమనించినట్లు డిఫెన్స్ అధికారి తెలిపారు. దాడిచేస్తే భారీ మొత్తంలో ఉన్న మెథాఫెంటమిన్ బయటపడింది.

# నాకుటుంబ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా..

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తే, కచ్చితంగా నా కుటుంబ సభ్యుల ఆశీస్సులతో వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. నాకు గాంధీ కుటుంబంతో ఉన్న అనుబంధం వల్లనే రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. చాలా సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు నన్ను రాజకీయాల్లోకి లాగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో లేదా ఇతర రాజకీయ గొడవల సమయంలో నా పేరును బాగా వాడుకుంటుంటాయి. ప్రియాంక నుంచి చాలా నేర్చుకున్నా. నా కుటుంబం నుంచి,ముఖ్యంగా నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకున్నా. వాళ్లు పార్లమెంట్‌లో చాలా చక్కగా పనిచేస్తున్నారు. నేను ఎప్పుడూ ప్రియాంక పార్లమెంట్‌లో ఉండాలని కోరుకున్నాను. ఇప్పుడు ఆమె ఎంపీగా ఉంది. చాలా కష్టపడి పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నన్ను రాజకీయాల్లో



తేవాలని నిర్ణయిస్తే, విభజన శక్తులతో పోరాడడానికి, దేశాన్ని లౌకికంగా ఉంచడానికి కృషి చేస్తా. ఇందుకోసం పార్లమెంట్‌లో మరిన్ని గొంతుకలు అవసరం అని నేను అర్థం చేసుకున్నా. నా కుటుంబ సభ్యులతో ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో, ఏ మార్పు అవసరమో నాకు చాలా అవగాహన ఉందని వారికి తెలుసు.బ్యాంక్ రుణాల ఎగవేత కేసులో ప్రధాన నిందితుడిగా ఉండి, దేశం నుంచి పారిపోయిన వ్యాపారవేత్త మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేయడంపై రాబర్ట్ వాద్రా తనదైన రీతిలో స్పందించారు. మెహుల్‌ను అరెస్ట్ చేయడం మన దేశానికి చాలాపెద్ద విషయం. అయితే అరెస్ట్ చేయడం ముఖ్యమైనదే అయినప్పటికీ, అతను దోచుకున్న సొమ్మును తిరిగి వసూలు చేయడం, నష్టపోయిన వ్యక్తులకు తగిన విధంగా పరిహారం అందించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. నీరవ్ మోదీ సహా, ఆర్థిక నేరస్థులను తిరిగి భారత దేశానికి రప్పించాలి. నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేలా చూడాలి అని రాబర్ట్ వాద్రా అన్నారు. 65ఏళ్ల వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.13,850 కోట్ల రుణం తీసు కుని ఎగ్గొట్టాడు. ఇతని మేనల్లుడు నీరవ్ మోదీ కూడా ఈ మోసంలో ప్రధాన పాత్రధారిగా ఉన్నాడు. వీరిద్దరి గురించి సీబీఐ, ఈడీలు గాలి స్తున్నాయి. 2018 జనవరి 2న భారతదేశం నుంచి పారిపోయిన మెహుల్ ఛోక్సీని బెల్జి యంలో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.

# జడ్జిని దొంగగా చూపించిన పోలీస్

**లక్నో, ఏప్రిల్ 14:** ఒక పోలీస్ అధికారి ఏకంగా జడ్జిని దొంగగా పేర్కొన్నాడు. ఆ చిరునామాలో వెతికినా కనిపించలేదంటూ కోర్టుకు నివేదిక ఇచ్చాడు. ఆ న్యాయమూర్తి ఇది చూసి కంగుతిన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2012లో రాజ్‌కుమార్ అలియాస్ పప్పుపై దొంగతనం కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ కాకుండా అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. పలుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రాజ్‌కుమార్‌ను నేరస్థుడిగా ప్రకటించి సంబంధిత సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నగ్మా ఖాన్ పోలీసులను ఆదేశించారు. కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బన్వరీలాల్ కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దానిని పూర్తిగా చదవకుండానే కోర్టుకు నివేదిక ఇచ్చాడు. నిందితుడి పేరుకు బదులు న్యాయమూర్తి నగ్మా ఖాన్ పేరును ప్రస్తావించాడు. ఆ చిరునామాలో వెతికినప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నిందితుడ్ని కనుగొనలేకపోయినట్లు అందులో పేర్కొన్నాడు. మరో వైపు మార్చి 23న ఈ కేసుపై కోర్టులో విచారణ జరిగింది. ఎస్ఐ బన్వరీలాల్ కోర్టుకు సమర్పించిన నివేదిక చూసి న్యాయమూర్తి నగ్మా ఖాన్ గందరగోళం చెందారు. నిందితుడి పేరు



బదులు తన పేరు ఉండటం చూసి ఆమె షాకయ్యారు. ఆ పోలీస్ అధికారి నిరక్ష్యం పై మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ బన్వరీలాల్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై శాఖాపరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# కడప చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు దుర్మరణం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. తిరుపతి నుంచి నంద్యాల వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో స్కార్పియో లో వస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు .అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ప్రమాద దృశ్యం భీతావహంగా కనిపించింది. బస్సును ఢీకొన్న స్కార్పియో టాప్ మొత్తం లేచి దూరంగా పడిపోయిందంటే ఎంత వేగంగా వాహనం నడిపారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనలో వెనుక వస్తున్న పోలీసు వాహనం బొలేరో కూడా చెట్టుకు ఢీకొంది.కడప తిరుపతి ఏసి బస్సును కూడా ఢీకొట్టిన స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం సోమరాజుల పల్లెకు చెందిన వినోద్ అక్కడికక్కడే మరణించాడు. అలాగే చాగలమర్రి మండలం బి కొత్తపల్లి కు చెందినతో పాటు ధర్మారెడ్డి మృతి చెందాడు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్ కు కూడా గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ చేరుకొని రాకపోకలు పునరుద్ధరించారు. స్కార్పియో నుంచి మృతులను వెలికి తీసేందుకు చాలా కష్టపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి.

ఈ రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. పోలీసు సహాయక చర్యలు చేపట్టారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతుల్లేని బాణసంచా తయారీలు - అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ పూజ్యం

**అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అనకాపల్లి జిల్లాలో జరిగినన్ని ప్రమాదాలు ఏ జిల్లాలో కూడా కానరావు. పారిశ్రామిక హబ్ గా రూపుదిద్దుకుంటున్న తరుణంలో జిల్లాకు ఇటువంటి పరిణామాలు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. కైలాస పట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన భారీ పేలుళ్ళు, 8 మంది మృతి, మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు ?!!!జిల్లాలో మొత్తం బాణాసంచా తయారీ కేంద్రాలు 40 ఉండగా వీటిలో 20 కి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారికంగా కొనసాగుతున్నాయంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది. కోటవురట్ల బాణా సంచా తయారీ కేంద్రం కు వచ్చే ఏడాది వరకూ లైసెన్స్ కు అనుమతులు ఉన్నప్పటికీ పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి ఏటా తీసుకోవాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్లు గా తెలుస్తోంది. ఈ మూడు శాఖలు కూడా రొటీన్ చెకప్ కూడా చేయలేనట్లు తెలుస్తుంది. అనుమతులకు మించి ప్రమాదకరమైన మందుగుండు ముడిసరుకు నిల్వలు ఉన్నాయని సాక్షాత్తు హోం మంత్రి అనిత మీడియా సమావేశంలో చెప్పారు. ఈ నిల్వలు అధికంగా ఉన్న కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందనే చెప్పాలి. ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం మండలం లో బాణాసంచా తయారీ కేంద్రంలో ఏడేళ్ల క్రితం పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో అంత పెద్ద ప్రమాదం సంభవించినపుడు అధికారులు ఇంత నిరక్ష ్యంగా ఎలా ఉన్నారు ?ఈ ప్రమాదాలు పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపమనే చెప్పవచ్చు. ఆదివారం జరిగిన ప్రమాదంలో బాణాసంచా కేంద్రం నిర్వాహకుడు కూడా మృతి చెందడంతో బాధితులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. జనావాసాల నడుమ బాణాసంచా తయారీ కేంద్రం కు అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినా!!!పర్యవేక్షణ నిరంతరం ఉండాలని గ్రామస్తులు చెబుతున్నారు. మృతుల్లో ముగ్గురు సామర్లకోట కు చెందిన వారు కాగా, మిగిలిన వారు కోటవురట్ల ప్రాంతంలో వేరు వేరు గ్రామాలకు చెందిన వారు.

కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత...పేలుడులో మృతి చెందిన వారి దేహాలను అధికారులు ఆయా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరు మృతదేహాలకు నర్సీపట్నం లో పోస్ట్ మార్టం నిర్వహించగా, రెండు మృతి దేహాలకు అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. క్షతగాత్రులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడం.

# సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మురం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావత్రుతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయుల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.



## ఆగమోక్తంగా శ్రీ మల్లేశ్వరుని ఆలయంకు ద్వాదశ ప్రదక్షణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో సోమవారం ద్వాదశ ప్రక్షణా కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈనెల 8 నుండి 13వరకు వైభవోపేతంగా నిర్వహించిన చైత్రమాస బ్రహోత్స వాలు పవిత్ర కృష్ణానదిలో ఆదివారంజరిగిన నదీ విహారంతో ముగిసిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పంచవాయిద్యము, వేదపఠనము, రుద్రసూక్తము, స్తోత్ర పఠనము, భేరి, కహలకము (కొమ్ముబూర), కాంస్యనాదము, వీణానాదము, మురళీనాదము, గానము, నృత్యము, మౌనము వంటి 12 అంశములతో 12 ప్రదక్షణలు జరిగాయి. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పవళింపు సేవ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన వై మధుసూదన రావు రు.1లక్ష విరాళం, బంగారు గోపురం పనులకు రు.1లక్ష విరాళాన్ని, గో సంరక్షణకు రు.1లక్ష, శివాలయం అభివృద్ధికి రు.15,101, వెరసి మొత్తం రు.3,15,101లను సోమవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## .ప్రభుత్వ భూములకు రక్షణగా వుండాల్సిన రెవెన్యూ అధికారులే రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తున్నారు

**దొరవారిసత్రం ఎప్రిల్ 14 ప్రభాత వార్త..** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందంటు మండల ప్రజలు వాపోతున్నారు.గత మూడు నెలలుగా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువు భూములలో రెచ్చిపోతున్న గ్రావెల్, మట్టి దొంగలు,తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు. దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ చెరువు భూములు ఆక్రమనకు గురైతున్నాయని,మట్టిమాఫియా,ఇసుక మాఫియా జరుగుతుందని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సమాచారం.గత కొంతకాలంగా అక్కరపాక రెవెన్యూ పరిధిలో చెరువు భూమలను ఆక్రమించి రియలస్టేటు వెంచర్లు ఏర్పాటు చేశారని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి అక్కరపాక ఆయకట్టు కమిటీసభ్యులు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అక్రమంగా చెరువు భూములు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు కమిటీ సభ్యులు తెలిపారు.అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తూ చట్టాన్ని తన చుట్టంలా మార్చి ప్రభుత్వ భూములు రక్షనలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమన,మట్టి మాఫియా జరుగుతున్నా తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ పరిధిలో జరిగే భూ ఆక్రమనలు,చెరువు భూమిలో మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని అక్కరపాక గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై ఆర్.డి.ఓ కిరణ్మయి గారిని వివరన అడగగా వారు స్పందించలేదని సమాచారం.

## కార్యకర్తల ఆమోదం లేని వారికి పదవులు ఇచ్చే ప్రసక్తి లేదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా మార్కుల సాధన - నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డులు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కాలేజీల్లో విద్యను అభ్యసించి అసమాన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సన్మానించనున్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు ఉండవల్లి నివాసంలో జరగనున్న జరగనున్న సన్మాన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వారితో కలిసి మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇంటర్, ఒకేషనల్ లో టాప్ మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులకు సన్మానంప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రైవేటు కాలేజీల మాదిరిగా అభినందించి, ప్రోత్సహిస్తామని విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేయడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), ఏపీఆర్ జేసీ, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ లలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎమ్ఈసీ గ్రూప్ ల్లో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు కలిపి మొత్తం 52 మంది టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించనున్నారు. వీరిలో 6గురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు.అత్యుత్తమ మార్కులు పొందిన 52 మందిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు .



ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్.

# 2026 నాటికి ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు సరిహద్దు గ్రామంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్తా ్యలలోని కృష్ణానదిపై గుంటూరు జిల్లా మాదిపాడు వరకు నిర్మిస్తున్న బ్రిడ్జిని 2026 నాటికి పూర్తి చెయ్యాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్‌తో కలిసి సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను రాజగోపాల్ పరిశీలించారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు నిర్మాణ పనుల తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఈబ్రిడ్జి వలన ఈ రెండు జిల్లాలతోపాటు సరిహద్దులోని తెలంగాణా గ్రామాల వారికి కూడా అన్ని విధాలుగా ఉపయోగాలు ఉంటాయన్నారు. బ్రిడ్జి ద్వారా రాకపోకలకు ప్రయాణాలు సులభతరం అవుతుందని, ఇంత వరకు బల్లకట్టుపై ప్రయాణించటం ఆందోళన, భయం కలిగిస్తున్నాయంటున్న ప్రజలకు బ్రిడ్జి ద్వారా ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు కూడా ఎక్కువగా ఉండటం వలన రవాణా రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అలాగే ఆర్ అండ్ బి శాఖ మంత్రి కూడా ఈ బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారన్నారు.

జరుగుతున్న ఈ నిర్మాణ పనులను పరిశీలించేందుకు తాము తరచుగా ప్రాజెక్టు వద్దకు వస్తుంటామన్నారు.

# నడిరోడ్డు పై బేడీలతో వైసిపి కార్యకర్తలు

## భగ్గుమన్న నాయకులు, కుటుంబీకులు కలకలం రేపిన పోలీసుల తీరు

**హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ఓ కేసులో వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం నడిరోడ్డుపై బేడీలతో నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఇది తెలిసిన వైసీపీ శ్రేణులు, నిందితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట టిడిపికి చెందిన మోహన్ అనే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడి సెల్ఫీ వీడియోని రిలీజ్ చేశారు. ఆ వీడియో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ నవీన్ రెండు రోజుల కిందట మోహన్ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసులకు ఆధ్వర్యంలో ఫిర్యాదు రాగా ఈ ఇద్దరినీ ఆదివారం అనంతపురం సమీపంలోని గూగూడు వద్ద అరెస్టు చేసినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిందూపు రానికి తీసుకొచ్చిన పోలీసులు గురునాథ్ సర్కిల్ నుంచి లోకేష్, నవీన్ లను బేడీలతో వన్ టౌన్ స్టేషన్ వరకు సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నడిపించుకుంటూ తీసుకెళ్లడం తాజా వివాదానికి కారణమైంది. ఈ ఉదంతం పై సాయంత్రం ప్రెస్ క్లబ్ లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త వేణురెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా నిందితుల కుటుంబీకులు కూడా హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు వ్యవహరించిన తీరు ఒక బ్లాక్ డేగా అభివర్ణించారు. ఎమ్మెల్యే, పిఏలు చెప్పినట్టు పోలీసులు నడుచుకు ంటున్నారని పసుపు కండువాలు వేసుకొని డ్యూటీ నిర్వహించాలని వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన దళిత, బీసీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలను అమానుష రీతిలో బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు అంటే తనకు ఎంతో గౌరవం ఉండేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. లోకేష్, నవీన్ లపై హత్యాయత్నం సెక్షన్ ను ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ఉదయం దళిత నాయకులంతా కలిసి వన్టౌన్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నిందితుల భార్యలు మాట్లాడుతూ తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారంగా శిక్షించాలని ఇలా రోడ్డుపై ఊరేగింపు గా బేడీలతో తీసుకురావడం తమకు తీరని ఆవేదన కలిగించిందని అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో డప్పు కొడుతూ ర్యాలీలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే అనంతపురం ఎంపీ

**అనంతపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డప్పు డప్పులు కొడుతూ నగర వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది. విశేషం. ఎమ్మెల్యే డప్పు కొట్టడం చూసి.. ఇతర నాయకులంతా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ , ఎమ్మెల్యే తో పాటు , జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ లేని భారతదేశాన్ని మనం ఊహించలేమన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటం ముద్రించాలి

## అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పేరెల్లి ఎలిషా మాదిగ



**విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీపై ముద్రించాలని ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు సమర్పించి నివాళర్పించిన అనంతరం మాట్లాడుతూ ఒక న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి, దళితులు, మహిళలు, కార్మికుల హక్కులకోసం పై నిరంతర పోరాటం చేసిన యోధుడని శ్లాఘించారు. అమెరికా 100 డాలర్‌పై ఆయన చిత్రపటాన్ని ముద్రించారని, కాని మన పాలకులు ఇప్పటివరకు కరెన్సీపై ఆయన చిత్రపటం ముద్రించలేదని మన దేశ కరెన్సీపై కూడా అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మందా వెంకటేశ్వరరావు మాది, లింగాల నరసింహులు మాదిగ, కంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, నూకపోగు ఏసు మాదిగ, కటికల సైదులు మాదిగ, వేల్పుల సురేష్, బేతపూడి జనార్ధన్, జిల్లా సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రూ.12కోట్లతో తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధి!

## - పూర్తిస్థాయిలో పటిష్టతకు చర్యలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో నెలవైన కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న ప్రధాన రవాణామార్గాలు రెండు ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి టిటిడి సంకల్పించింది. ఇందుకోసం 12కోట్ల రూపాయలతో రెండవ,మొదటి ఘాట్‌రోడ్లపై తారురోడ్లు నిర్మించేందుకు నిర్ణయించింది. ఈ అంశంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రతిపాదనలతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. భక్తుల సంఖ్యతోబాటు వాహనాల రాకపోకలు సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో ఎప్పుడో నాలుగేళ్ళక్రిందట ఘాట్‌రోడ్లను మరమ్మతలు చేశారు. తారురోడ్లను పున:నిర్మించారు. అయితే ఈ రోడ్లు ఇప్పుడు బాగా దెబ్బతినడం. పలుచోట్ల గుంతలమయంగా మారింది. వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఘాట్‌రోడ్లను సరిచేయాలని భావించారు.

## సరిహద్దుల్లో నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులుఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలనను చేపట్టారు. సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది.సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా చెప్పారు.

## రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ హఠాన్మరణం

### - జిఎం ఏకె జైన్ సహా పలువురి సంతాపం

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.కరుణాకర్(40) సోమవారం హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సికింద్రాబాద్‌లోని లాలాపేట్‌లో నివసిస్తున్న ఆయన సోమవారం బాత్‌రూంకి వెళ్లి చాలా సేపటివరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన తలుపుతట్టిన స్పందించకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా విగతజీవిగా పడివున్నారు. వెంటనే లాలాగూడలోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కరుణాకర్ నేపథ్యం :- స్వతహాగా ఎస్అండ్‌టీ విభాగానికి చెందిన ఆయన గత కొన్నేళ్ల క్రితం రైల్వే పౌరసంబంధాల విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. మృధుస్వబావి,సౌమ్యుడు అయిన కరుణాకర్ సహచరులతో,పాత్రికేయులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ రైల్వే మేనేజ్‌మెంట్, మీడియాలకు సమన్వయకర్తగా వ్యవహరించేవారు.

## ్రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన భూమి శ్వేత పత్రం విడుదల చేయండి వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లుగా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.



# సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ కృషి

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం జీవితాంతం కృషి చేశారని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి నివాళులు అర్పించినారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ పీసీసీ హనుమంతు రావు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. టీపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అంబేద్కర్ ఆశయసాధన కోసం కట్టుబడి ఉందని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శం, ఆచరణీయం అన్నారు. సమసమాజ స్థాపనచేయడాని మనం పోరాటం చేయాలని అణగారిన వర్గాలకు న్యాయం చేడానికి కులగణ దేశవ్యాప్తంగా చేయాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే దేశంలో పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. తెలంగాణలో సుపరిపాలన అంబేద్కర ఆశయాలతో చేస్తున్నామని అన్నారు.



# జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం

### కారును వెనుక నుంచి ఢీకొన్న లారీ

### ముగ్గురు దుర్మరణం.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై కారు వెనుకనుంచి లారీని ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాద సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం నెలకొంది. కాగా, మృతులు హైదరాబాద్ గాజుల రామారంగా గుర్తించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... హన్మకొండ వైపునుంచి హైదరాబాద్ వైపుకు వెళ్లుతున్న కారు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ శివారులో జాతీయ రహదారిపై వేగంగా లారీని వెనుకవైపు ఢీకొన్న సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన దంపతులు శ్రీను(50), రమణకుమారి(40), తోపాటు అనూష(22) ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఇద్దరు భార్యాభర్తలు అనంతలక్ష్మీ(65), రాజేశ్వర్‌రావు(70), సత్య అరవింద్(25)ల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతులు హైదరాబాద్ గాజుల రామారంలో ఉంటున్నారని గుర్తించగా, వీరందరూ కూడా ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురానికి చెందిన వారని, వీరు కాళేశ్వరంలో దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ గాజుల రామారంకు వెళ్లుతుండగా సంఘటన నెలకొన్నట్లు తెలిపారు. సంఘటనలో కారుముందుభాగం పూర్తిగా దెబ్బతింది. సంఘటన స్థలానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు ఇతర పోలీసు అధికారులు చేరుకుని క్షతగాత్రులు ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొనకుండా ప్రమాదానికి గురైన కారును సంఘటన స్థలం నుంచి తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించారు. సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అడవులపై బుల్డోజర్లు నడపడంలో కాంగ్రెస్ సర్కార్ బిజీ

### మేం పర్యావరణాన్ని కాపాడుతున్నాం : ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** తెలంగాణలో ప్రకృతి విధ్వంసం కొనసాగుతున్నదని, మూగ జీవాలను చంపేస్తున్నారని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లిలోని 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను జెసిపిలతో ధ్వంసం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. ప్రకృతిని ధ్వంసం చేయడం, వన్యప్రాణులను చంపడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉంది. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉంది. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారు అని ఘాటు కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడమే ముఖ్యమని అన్నారు. కానీ తాము మాత్రం కొత్తగా అడవులను సిద్ధం చేసేందుకు కష్టపడుతున్నామని వివరించారు.

# ఆర్టీసీలో 3,038 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

### ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా నియామకాలు

### పెండింగ్ సమస్యల పరిష్కారానికి సర్కారు సానుకూలం

### టిజిఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆర్టీసీ కళాభవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంత్యోత్స వాలు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంస్థలో మూడున్నరేళ్లుగా వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడు తున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. భవిష్యత్ లోనూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని ఆయన అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యోత్స వాలు ఆర్టీసి ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ నిర్వహణలో జరిగింది. సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించి ప్రసంగించారు. కులం, మతం, లింగ బేధం లేకుండా ప్రజలందరికీ సమాన అవకాశాలుండాలని అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. బలహీన వర్గాలకు చిరస్థాయిలో నిలిచిపోయే వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయాలు తరతరాలకు స్ఫూర్తి అని కీర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఇటీవల 3038 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణను ఈ నియమాయాల్లో సంస్థ అమలు చేస్తుందని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని, వాటి పరిష్కారానికి ప్రభు త్వం కూడా సాను కూలంగా ఉందని అన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సం క్షేమానికి సంబం ధించి అన్ని అంశాలను రాష్ట్ర ప్రభుత్వ సహకా రంతో యాజ మాన్యం పరిశీలి స్తోందని, కొందరు చేసే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ఉద్యో గులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్ నర్మద, సీపీఎం ఉషాదేవి, రంగారెడ్డి ఆర్‌ఎం శ్రీలతతో పాటు ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘ నాయకులు రాజయ్య నాయక్, గడ్డం శ్రీనివాస్, సుభాష్, యాదయ్య, కృష్ణ, చంద్రకళ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

**బస్ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బస్ భవన్ లో సోమ వారం ఆ మహనీయుని చిత్రపటానికి టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్ నర్మద, సీపీఎం ఉషాదేవి, సీటీఎంలు శ్రీదేవి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిజిఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్, చిత్రంలో ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ తదితరులు

# పార్క్‌హయత్‌లో అగ్ని ప్రమాదం

### హోటల్ మొదటి అంతస్తు స్పా రూమ్‌లో షార్ట్‌సర్క్యూట్

### ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో ఆందోళన

### మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది

### అదే హోటల్‌లో సన్‌రైజర్స్ ఆటగాళ్ల బస .. తప్పిన ప్రమాదం

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** హైదరా బాద్‌లోని పార్క్ హయత్ హోటల్లో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుకుంది. హోటల్ మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సిబ్బంది, అతిథులు భయాం దోళనకు గురయ్యారు. అనంతరం మంటలు అదుపులోకి తేవడంతో అంతా ఊపిరి పీల్చుకు న్నారు. అయితే ఇదే హోటల్లో సన్రైజర్స్ హైదరా బాద్ జట్టు బస చేస్తోంది. ఈసందర్భంగా డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కీలక విష యాలు వెల్లడించారు. హోటల్ మొదటి ఫ్లోర్‌లో అగ్ని ప్రమాదం సంభవించిందని, ఆ సమయంలో ఎస్‌ఆర్‌హెచ్ ప్లేయర్లు 5వ ఫ్లోర్ లో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. స్పారూమ్స్‌లో స్టీమ్ బాత్ చేసే ప్రాంతంలో షర్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. స్పా రూమ్స్ ఉడ్‌తో తయారు చేసి ఉందని అందుకే మంటలు అంటుకున్నాయని, పొగ దట్టంగా కమ్ము కోవడం వల్ల ప్రమాదం జరిగిన చోటుకు పార్క్ సిబ్బంది వెళ్లలేకపోయారని పేర్కొన్నారు. పార్క్ హయత్ సిబ్బంది జూబ్లిహిల్స్ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారని, వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేయడంతో పాటు పొగను కూడా అదుపులోకి తీసుకొచ్చినట్లు వెంకన్న వెల్లడించారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో 5వ అంతస్థులలో సన్‌రైజర్స్ ప్లేయర్లు ఉన్నారని, ప్రమాదం జరిగిన వెంటనే ఎస్‌ఆర్‌హెచ్ టీమ్ అక్కడి నుంచి వెళ్ళిపోయిందనే దాంట్లో నిజం లేదన్నారు. వాళ్లు ముంబైతో మ్యాచ్ కోసం సోమవారం మధ్నాహ్నం ముంబై బయల్దేరారని పేర్కొన్నారు. ప్రమాదంలో సన్‌రైజర్స్ ఆటగాళ్లకు ఎలాంటి అపాయం కలగలేదని పేర్కొన్నారు.





# మహబూబ్‌నగర్‌లో ఈతకు వెళ్లి ఐదుగురు జలసమాధి

### దివిటిపల్లి వద్ద క్వారీలో ముగ్గురు..

### మోతిఘనపూర్ చెరువులో ఇద్దరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** ఈతకు వెళ్లి ఐదుగురు జలసమాధి అయిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి ముగ్గురు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దివిటిపల్లి సమీపంలోని మెడికల్ కాలేజ్ క్వారీలో కొందరు యువకులు ఈతకు వెళ్లారు. దాదాపు రెండు దశాబ్దాల కింద మట్టి తీయడంతో పెద్ద పెద్ద గుంతలుగా మారాయి. దీంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వదిలేయడంతో గుంతల్లో నీళ్లు నిలువడంతో వేసవిలో యువకులు స్విమ్మింగ్ చేసుంటారు. ఈక్రమంలో సోమవారం దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు క్వారిలో పడి మృతి చెందారు. గమనించిన వారు చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. రోదనలు మిన్నంటాయి. మృతి చెందిన వారిలో ఎండి మహమూద్ (30), విజయ్(32), అయ్యప్ప (16)గా పోలీసులు నిర్ధారించారు. ఈతకు వెళ్లి మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ కడియాల మోహన్ డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన క్వారీ తవ్విన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి వి పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలానగర్ మండలం మోతిఘనపూర్ పెద్ద చెరువులో గంగాధర్ పల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈతకు వెళ్లి చెరువులో పడి గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. గంగాధర్ పల్లికి చెందిన శివకుమార్ (46) ఈతకు వెళ్లి చెరువులోని పొదలలో చిక్కుకున్నాడు. అతనిని కాపాడే ప్రయత్నంలో యాదగిరి (22) కూడా చిక్కుకొని మృతి చెందాడు.

# మీ ప్రతి కలను సాకారం చేస్తున్నాం!

### నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ సింధూర నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభకు అడ్డే లేకుండా పోయింది. సైన్స్ గ్రూపుల్లో 4 విభాగాలకుగాను 3 విభాగాల్లో స్టేట్ ఫస్ట్ మార్కులతో అదరగొట్టారు. ఈ సందర్భంగా విజయవాడ, బెంజ్ సర్కిల్‌లోని నారాయణ క్యాంపస్‌లో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, రమా నారాయణ, అకడమిక్ డైరెక్టర్ పి ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ .. నారాయణపై నమ్మకం ఉంచి వారి పిల్లలను చేర్చిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ కలల సాకారానికి ఏ విధంగా అయితే కష్టపడతారో, అదే విధంగా నారాయణ విద్యాసంస్థలు కూడా విద్యార్థుల కలలను నెరవేర్చడానికి నిరంతరం శ్రమిస్తోందన్నారు. విద్యార్థుల కలలే, తమ కలలుగా నారాయణ భావిస్తోందన్నారు. ఎక్కడా రాజీ పడకుండా పోటీ ప్రపంచంలో రాణించడానికి కావలసిన అన్ని వనరులను నారాయణ సమకూర్చుతోందన్నారు. అందుకు నిదర్శనంగానే జూనియర్ ఎంపిసిలో స్టేట్ ఫస్ట్ 468/ 470 మార్కు సాధించటం జరిగిందన్నారు. అలాగే సీనియర్ ఎంపిసిలో 992/1000 స్టేట్ ఫస్ట్ మార్కులను ముగ్గురు కైవసం చేసుకున్నారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలోనూ 992/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించిందన్నారు. అలాగే జూనియర్ బైపిసి విభాగంలోనూ ఏకంగా నలుగురు విద్యార్థులు 436/440 మార్కులు సాధించి విజయ ప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించారని తెలిపారు. విజయోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమా నారాయణ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగుర వేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఎంపిసి, బైపిసి విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. నారాయణ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌తోపాటు పటిష్టమైన మైక్రోషెడ్యూల్ కారణంగానే ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలుగుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నారాయణ బ్రాంచీల్లో అత్యుత్తమ మార్కులతో పాటుగా అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందన్నారు. నేటి ఈ అత్యద్భుత మార్కులే రేపటి జెఈఈ మెయిన్/అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాలకు అరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.





# గ్రూప్1 పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం

### సిబిఐ విచారణకు ఆదేశించాలి: పాడి కౌశిక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** గ్రూప్–1 పరీక్షకు సంబంధించి కోఠి కళాశాలలోని 18,19వ సెంటర్లలో 1,490 మంది పరీక్షకు హాజరుకాగా, 74 మంది ఎంపికయ్యారని,అదేవిధంగా 25 సెంటర్లలో 10 వేల మంది పరీక్ష రాస్తే కేవలం 69 మంది మాత్రమే ఎంపికయ్యారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. 654 మందికి ఒకే విధమైన మార్కులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్లు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. ఒక కాంగ్రెస్ నాయకుడి కోడలికి ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంకు వచ్చిందని, ఆమె కోఠి కళాశాలలోనే పరీక్ష రాశారని గుర్తు చేశారు. ఉర్దూలో పరీక్ష రాసిన 9 మందిలో ఏడుగురు ఎంపికయ్యారని, టాప్ 100లో ఉర్దూ మీడియం అభ్యర్థులు ముగ్గురు ఉన్నారని వెల్లడించారు. అయితే, 8వేల మంది తెలుగులో పరీక్ష రాస్తే కేవలం 60 మంది మాత్రమే ఎంపికయ్యారని, టాప్ 100లో నలుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. గ్రూప్–1 అంశంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకైతే పరీక్షను రద్దు చేశామని, కాంగ్రెస్ నాయకులు ఎందుకు రద్దు చేయడం లేదని నిలదీశారు.



అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

# భారతీయులందరి అభిమాని అంబేద్కర్

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### వి.బి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

### హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారతీయులందరి అభిమాని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం, కవాడిగూడ డివిజన్‌లోని రోటరీ కాలనీలో బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు వి.బి.ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటుచేసి, ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌లతో కలసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో దత్తాత్రేయ మాట్లాడుతూ ఎంతో పేదకుటుంబంలో పుట్టిన అంబేద్కర్ దేశంలోనే అత్యున్నత చదువు చదివి, చదువకు పేదరికం అడ్డు కాదని ఋజువుచేశారని కొనియాడారు. భారత దేశానికి రాజ్యాంగ నిర్మాణం చేసిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి కుల వివక్షకు గురయినప్పటికీ, కష్టపడి, చదువుకుని ఉన్నత స్థాయికి వచ్చారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తెచ్చినా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, బీజేపీ నాయకులు పూసరాజు, రమేష్‌రాం, టి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి దేవస్థానానికి 2 బ్యాటరీ వాహనాలను అందచేసిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** యాదాద్రి దేవస్థానానికి రెండు విద్యుత్ వాహనాలను ఎస్‌బి చైర్మన్ చల్లా శ్రీనివాసుల శెట్టి సోమవారం కార్పోరేట్ రెస్పాన్సిబుల్టీలో భాగంగా అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాల్లో ఎస్‌బిఐ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు.ఎంతో ఆధ్యాత్మికత ఉట్టి పడుతున్న ఈ దేవాలయానికి భక్తుల సౌకర్యం కోసం ఇటువంటి వాహానాలను ఎస్‌బిఐ ద్వారా అందించడం పట్ల తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం అలయ ఈవో భాస్కర్‌రావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యాన్ని ముఖ్యంగా వృద్దులు,మహిళలు,చిన్నారులు దృష్టిలో ఉంచుకుని ఆలయానికి విద్యుత్ వాహానాలను అందచేయడం పట్ల ఎస్‌బిఐ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్‌కుమార్ ఇతర ఆలయ ఉన్నాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యక్కపేట అడవిలో పెద్దపులి అడుగులు

### మూడు రేంజిల అధికారుల బృందం గాలింపు

### అటవీ శాఖ అధికారులకు కంటిమీద కునుకు కరవు



**తాడ్వాయి, ప్రభాతవార్త :**పెద్దపులి అందరిని హడలెత్తి స్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయ్య క్కపేటలో సంచరిస్తుందని తెలియడంతో చుట్టుపక్కల సమీప గ్రామాల ప్రజలు భయందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు గుంపులు, గుంపులుగ కనిపించడం చూసినవాళ్లంతా భయంతో జంకుతున్నారు. అటవీశాఖ అధికారులు తెలిపారు. ఉన్నట్టుండి అకస్మాత్తుగ బయ్యక్కపేట అడవుల్లోకి రావడం ఆవుల గుంపుపై పంజావిసిరింది. తాజాగా ఇదే అడవిలో పాగావేసినట్టు వాట్టివాగులో సంచసిస్తుందని ఫారిస్టు అధికారులు తెలిపారు. వాగులో తిరగడాన్ని అడుగులను గుర్తించినట్లు తెలిపారు, మొదటిరోజు జరిగిన సంఘటన నుంచే గొత్తెకోయగిరిజనులు ఇంకాతేరుకోలేదని ఆ గూడెం గిరిజనులు భయందోళనలో ఉన్నట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా ఉన్నతాదికారుల ఆదేశాలమేరకు పెద్ద ఎత్తున కదిలివెల్లారు. తాడ్వాయి వైల్డులేఫ్ ,మేడారం రేంజి, పస్రారేంజి అధికారులు, డివిజన్ అదికారులు బయ్యక్కపేట సమీపంలోని ముసలమ్మపెంటలో గాలింపు చేసి అడుగులను గుర్తించి నిర్ధారణకొచ్చారు.

పెద్దపులి సంచారంపై నిఘపెట్టారు. తాజాగ బయ్యక్కపేటలోని వట్టివాగులో తిరుగుతున్నట్లు అదికారులు ఆ వాగులో అడుగులను గుర్తించారు రోజుకో ఏరియా అడవిలో తిరుగుతూ ఫారెస్టు అదికారులకు కంటిమీదకునుకు లేకుండా చేస్తుంది. వణుకుపుట్టిస్తుంది.

**ఆవు మృతి.. యజమానికి పరిహారం ఇస్తాం..**

పెద్దపులిదాడిలో ఆవుమృతిచెందిన యజమానికి అటవీశాఖ పరిహారం చెల్లిస్తుందని మేడారం వైల్డులేఫ్ రేంజర్ ఎల్లయ్య తెలిపారు. సోమవారం పెద్దపులి దాడివిషయం పై ప్రభాతవార్త,వివరణ కోరింది. నిజమే ఆవుమృతికి నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు, పై అధికారుల ఆదేశం మేరకు డబ్బులు ఇస్తామని అన్నారు. పెద్దపులి దాడిలో గాయపడినా, మృతిచెందిన బాదితులకు నష్టం ఇవ్వడం జరుగుతుందన్నారు. గొత్తెకోయ గూడెం వాల్లకు ఈ విషయం తెలిపినట్టు చెప్పారు. మళ్లిపెద్దపులి కనిపిస్తె సమాచారం చెప్పాలని ముసలమ్మ పెంట గొత్తె గూడెంను అధికారులు సందర్సించి చెప్పామన్నారు.

**వట్టివాగులో పెద్దపులి..**

బయ్యక్కపెటలోని వట్టివాగులో ఉన్నట్లు అడుగులను గుర్తించినట్లు మేడారం రేంజర్ ఎల్లయ్య ప్రభాతవార్తకు తెలిపారు. పెద్దపులికి ఆహారం,నీల్లులేక అలమటిస్తుంది. ఇవి లభించే అడవికి పోతుంది. అది ఇక్కడ కావచ్చు వేరెజిల్లా కావచ్చును అన్నారు .బయ్యక్కపేట అడవిలో సంచరిస్తున్న క్రమంలో మేము అప్రమత్తంగా ఉండిజాగ్రత్తలు తీసుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ తెలిపారు. వట్టివాగును ఆదివారం సందర్సించి మూడుటీమ్ ల బృందం వెతికినట్లు తెలిపారు.

వాగులో పెద్దపులి తిష్టవేసినట్లు అడుగులు చూశామని అన్నారు. ఎటువైపున పోతుందో గమనించి చర్యలు చేపట్టడం, ఆ ఏరియా గ్రామాల ప్రజలను ఆవులను దాడికిపాల్పడకుండా అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. మేడారం పరిసరగ్రామాలు ప్రజలను అలర్ట్ చేసినట్లు తెలిపారు. పెద్దపులి సంచారంతొ ఫారెస్టు అధికారులకు కంటిమీకునుకు లేకుండా అవుతుందని అటవీశాఖ అధికారులు అంటున్నారు. బయ్యక్కపేటలో ఆవుల గుంపుపై దాడిచేసింది. ఈ విషయం తెలియగానే మూడు రేంజిల అధికారులు వెళ్లి రోజంతా అడవి పట్టుకుని తిరిగి అవస్థ పడినట్టు తెలిపారు. పస్రా, మేడారం, తాడ్వాయి రేంజిల అదికారులు, సిబ్బంది అడవుల్లో గాలింపు చేపట్టినట్లు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సీతానగరం , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం సీతానగరం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు, రాజకీయ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సీతానగరం స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బండి సత్య ప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులకు విచ్చేసిన పైడిమళ్ళ గణేష్, పలివెల వీరబాబుకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, విద్యావంతులు కావాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీతానగరంలోని స్థానిక సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయం వద్ద పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువతకు క్రికెట్ కిట్లను అందించారు. సీతానగరం బస్టాండ్ సెంటర్ వద్ద ఈతకోట గంగాధర్ ఆధ్వర్యంలో వాహనదారులకు మజ్జిగను పంపిణీ చేశారు.

# ఆంధ్రా శబరిమలైలో ఘనంగా విషు పండుగ

**శంఖవరం , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** శంఖవరం మండలంలోని సిద్ధివారి పాలెంలో గల సిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుచున్న ఆంధ్రా శబరిమలైలో అయ్యప్పస్వామి వారి విష్ణు పండుగ సోమవారం అంబరాన్నంటింది. స్వామి వారి సన్నిధిలో ఆంధ్రా శబరిమలై ట్రస్ట్ చైర్మన్ భూపతి, డాక్టర్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి చేతుల మీదుగా వేకువ జామునే అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకాలు, అష్ట ద్రవ్యాల అభిషేకాలు, నవ కలశాభిషేకం, ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి ప్రధానాలయం ఎదురుగా గణపతి హెరీమం, ధర్మశాస్త హెరీమం నిర్వహించి, స్వామివారిని సుంధరంగా అలంకరణ గావించి, పడినెట్టాంబడి మీదుగా తీసుకొచ్చి, పల్లకీలో ఆశీనులు గావించి, గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆంధ్రా శబరిమలై ఆవరణలో గల కుసుమంచి కోనేరులో సుంధరంగా అలంకరించిన వేదికపై అయ్యప్ప స్వామిని ఆశీనులు గావించి, విశేష పూజలు నిర్వహించి, హాజరైన పలువురు దంపతులు, భక్తులతో దీపోత్సవం గావించి, భక్తులు చేస్తున్న అయ్యప్పస్వామి నామస్మరణతో స్వామివారికి చక్ర స్నానం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని సుంధరంగా అలంకరించి, ప్రత్యేక పూజలతో స్వామి వారిని కోనేరు నుండి ప్రధానాలయానికి పల్లకి లో గ్రామోత్సవంతో తరలించారు. అనంతరం మూలవిరాటైన అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకం, పలు రకాల పండ్ల రసాలుతో అభిషేకాలు గావించారు. అయ్యప్ప స్వామి సన్నిధిలో దిగువున గల మండపంలో 108 వెండి లక్ష్మీదేవిలకు, ఒక బంగారు లక్ష్మీదేవి విగ్రహానికి భక్త మహిళా మణులతో లక్ష్మీదేవి పూజ గావించి, ముత్యాలు, వజ్రాలతోనూ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో చైర్మన్ శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన గావించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు గురుస్వామి మాట్లాడుతూ తాను, అయ్యప్ప భక్తులు విషు ఉత్సవంలో పాల్గొని స్వామి వారిని సేవించడం, ఆరాధించడం జన్మజన్మల పుణ్యఫలమన్నారు. అయ్యప్పను సేవించిన వారికి సకల సమస్యలు తొలగి, సుఖ, సంతోషాలతో వర్ధిల్లుతారని భక్తులకు ఆశీర్వచనం పలికారు. ఉత్సవంలో కుసుమంచి కృష్ణారావు, బొండా జగదీష్, రమేష్, నాని, నగేష్ దంపతులతోపాటు, రాష్ట్రం నలుమూలల నుండి విశేషంగా భక్తులు హాజరై పాల్గొన్నారు.



# వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రౌతులపూడి , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** వాడ వాడలా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి జి. శివరామకృష్ణయ్య, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి పూలవమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ను కొనియాడారు. పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సై జి వెంకటేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అదేవిధంగా మండలంలోని రాజవరం, ములగపూడి, బలరామపురం, రౌతులపూడి, ఏ. మల్లవరం, ఎస్ అగ్రహారం, శృంగవరం తదితరగ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలుకూరి రామకుమార్, ప్రతిపాడు సిఐ బి సూర్య అప్పారావు, ఎస్సై జి వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మురుగులమ్మ అమ్మవారి జాతర



**అంబాజీపేట , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** మండలంలోని ఇరుసుమండ గ్రామ దేవత శ్రీ మురు గుల మ్మ అమ్మవారి జాతర ను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భం గా ఏర్పాటుచేసిన గరగ నృత్యాలు ,కోయి డ్యాన్సు లతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమా లు ఆకట్టుకున్నాయి. అమ్మవారి తీర్ధ మహోత్సవాలలో భాగంగా అమ్మవారికి గత పది రోజులుగా గ్రామోత్సవం, ఉత్సవాలను నిర్వహించారు. మంగళవారం అమ్మవారి తీర్థం నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నైతిక విలువలు గల విద్యను అందించాలి : రామానుజ జీయర్ స్వామీజీ

## - కత్తిపూడి లో గురుకుల్ విద్యాలయం ప్రారంభం



**శంఖవరం , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** నేటి విద్యా వ్యవస్థలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని శ్రీ త్రిదండ అహోబిల రామానుజ జీయర్ స్వామి పేర్కొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి లో నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల్ విద్యాలయాన్ని సోమవారం స్వామీజీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్నత లక్ష్యంతో ఏర్పాటుచేసిన విద్యాలయంలో విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలన్నారు విద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశాలతో పాటు వారికి ఆసక్తి ఉన్న క్రీడా కూడా ఆడించాలన్నారు. నీబద్ధత నైతిక విలువలు అందించాలని విద్యార్థులకు ఆచార సాంప్రదాయాలు సాంస్కృతం భాగవతం వంటి అంశాలను కూడా పాఠ్యాంశంగా నేర్పించాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ పర్వత సురేష్ లు మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి అవసరమైన ఆణిముత్యాలను అందిస్తూ పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన హెూమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యాలయం చైర్మన్ నరమశెట్టి కిషోర్ కుమార్ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి స్థానిక నేతలు కీర్తి సుభాష్ కంచిపోయిన శ్రీను కాలింగ్ జనార్ధన్ లక్ష్మీ బాబు దేశలంక వెంకటరమణ మచ్చ గంగరాజు మంచాల సత్యనారాయణ గాబు శివ కంద గోవిందు నక్క శ్రీను జ్యోతుల శ్రీనివాస్ కరణం సుబ్రహ్మణ్యం గాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు



# బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడు : రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు శివ



**శంఖవరం , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిరాస్మరణీయుడని రాష్ట్ర టి ఎన్ టి య సి ఉపాధ్యక్షుడు వెన్న శివ పేర్కొన్నారు భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న ,దళిత, బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను పురస్కరిం చుకుని అంబేద్కర్ విగ్రహని కి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు కొనియా డారు. బడుగుల హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా వారికి రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన మహెూన్నత వ్యక్తి అని, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలుకూరు రామకుమార్ కంచిపోయిన శ్రీను కాలింగ్ జనార్ధన్ సాధన లక్ష్మీ బాబు నక్క శీను గాబు శివ వెంకటరమణ జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం గాబు సుభాష్ సత్తిబాబు, ప్రకాష్ అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొత్తపేట రూరల్ , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు మండలంలోని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఈశ్వరరావు కాశి అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు .జోహార్ బాబా సాహెబ్ అనీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం మనీ నినాదాలు చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయం లన్నింటి లోనూ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి అధికారులు, ఉద్యోగులు అంబేద్కర్ జయం తి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌతు ఈశ్వరరావు మాట్లాడుతూ విద్య మాత్రమే మనిషిని అత్యున్నత శిఖరాలకు చేరుస్తుందనే దానికి డా.అంబేద్కర్ ఉదాహరణగా నిలుస్తారని అన్నారు. అంబేద్కర్ ఆర్థిక రంగ దార్శనికత నేటి భారతదేశ సుస్థిర ఆర్థిక వ్యవస్థకి కారణ భూతమైందని వివరించారు. అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా రాజ్యాంగ భారత రాజ్యాంగం రూపొందించిన కారణంగానే అన్ని సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించబడ్డాయని అన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకంగా తీసుకోవాలి



**కోనసీమ బ్యూరో , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త )** సమాజ అభివృద్ధికి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి, ఆలోచనలు మార్గదర్శకంగా తీసుకుని భవిష్యత్తు తరాలకు అందించటానికి ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, అదే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళని ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ,ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వెంకట రామన్ లు అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరిం చుకొని మండల కేంద్రమైన ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, విద్యుత్తు సబ్స్టేషన్, మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యా లయాలు ,గ్రామాల్లోని అధికారులు, నాయకులతో కలిసి అంబే ద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బి. ఆర్ అంబేద్కర్ సమాజ అభివృద్ధి కొరకు వారి ఆలోచన, మేధాశక్తితో చక్కని రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అన్ని హక్కులను కల్పించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మనం చక్కగా అమలుపరుస్తున్నామని అన్నారు. బిఆర్ అంబేద్కర్ మార్గదర్శకాలను భవిష్యత్ తరాలకు అంది ంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా విద్య వల్లనే సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించవచ్చునని నమ్మారని పేర్కొన్నారు. స్త్రీ విద్యకు కృషి చేశారన్నారు. ఆయన పోరాటాన్ని మనం ఎప్పటికీ మరచి పోకుండా, స్ఫూర్తిదాయకమైన వారి ఆలోచనలను, మార గ్దర్శకాలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి ఆర్ రాజేశ్వర రావు, ఎస్సై ఎస్ రాము, విద్యుత్తు ఏఈ టి అశోక్, మండల పరిపాలనాధికారి రామ స్వరూపు అనిల్ పురుషోత్తం సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ హామీ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వ రం సమీపంలోని సీతంపేట - మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతా మన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవ యసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీ తమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపో యేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మురం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావత్ృతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రా యపడ్డారు. విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాల పై పాఠశాల, కళాశాల స్థాయిల్లోనే అవగాహన కల్పిం చాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉంద న్నారు.గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొం దిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజం లో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించా లన్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రవీణ్ పదో తరగతి, హర్ష ఇంటర్మీడియట్ చదువు తున్నారు. వీరిద్దరూ మరికొంత మంది యువకులతో కలిసి విజ్జేశ్వరం దగ్గర సీతంపేట- మద్దూరులంక సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు .నది లోతు తెలియక లోపలికి వెళ్లి మునిగి గల్లం తయ్యారు.గల్లంతైన ఇద్దరు యువకుల్లో ప్రవీణ్ తండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. తల్లి కువైట్ లో ఉంది. వారికి విషయం చేరవేశారు.మరో యువకుడు హర్ష తల్లి రాజమండ్రిలో నర్స్ గా పనిచేస్తున్నట్లు తెలిసిందని మంత్రి దుర్గేష్ విషయాలను మీడియాకు వెల్లడిం చారు.ఇలాంటి ఘటనలు హృదయవిదారకమని, ఏ తల్లిదండ్రులకూ తమ కళ్లముందే పిల్లల్ని కోల్పోయే పరిస్థితి రాకూడదని బాధాతప్త హృదయంతో తెలిపారు.



# అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి : ఎమ్మెల్యే బలరామకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని అంబెడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని, నేటి యువతకు ఆయన ఆశయాలు , ఆలోచనలు అనుసరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , జనసైనికులు పాల్గొన్నారు.

# భారతదేశానికి దిశ దశలు నిర్దేశించిన మహా మేధావి డా.బిఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం , ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :** ప్రపంచ మేధావి, స్వతంత్ర భారతదేశానికి దిశ దశలు నిర్దేశించిన డా. బిఆర్ అంబేద్కర్ కారణజన్ముడని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకుని రావులపాలెం అంబేద్కర్ పార్క్ వద్ద తదితర గ్రామాలలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ నేటి సమాజం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.



**అంబేద్కర్ ఆశయ సాధనకై కృషిచేయ్యాలి**

డా.బిఆర్ అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమ వారం అంబేద్కర్ 134 వ జయంతి సందర్భ ంగా రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, కోనసీమ ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి జగ్గిరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు**

అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశల ను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాం గ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని పలువురు కొనియాడారు.



ఈ సందర్భంగా రావులపాలెం ఆర్టీసీ డిపో వద్ద , గోపాలపురం, దేవరపల్లి, పొడగట్లపల్లి, ఈతకోట, ఊబలంక, వెదిరేశ్వరం, కొమరాజులంక, రావులపాడు, పోలవరం తదితర గ్రామాలలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, యువత నీలి జెండాలు పట్టుకుని బైక్ ర్యాలీలు నిర్వహించి జై భీమ్ నినాదాలతో హెూరెత్తించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మొటిమల్ల సమస్యలకు గ్రీన్ టీ

**ఎంత అందమైన ముఖమైనా మొటిమలతో ఆ అందం మారిపోతుంది. బుగ్గలపై, చుబుకంపై వచ్చే మొటిమలు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అయితే కొన్ని ప్రక్రియలతో వాటిని తొలగించుకోవచ్చు. చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉం టుందం టున్నారు నిపుణులు. దీనికి ఉదాహరణే మొటిమల సమస్య.**



ఎం త అం దమైన ముఖానికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అం దుకే వీటిని తగ్గిం చేందుకు ఇమె గా ఫ్యాటీ ఆమ్లాలు. ము ఖంపై మొటి మలు రావడానికి కారణమయ్యే సి బమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థం ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పని చేస్తాయి. చేపలు, ఆకుకూరలు, వాల్‌నట్స్, బీన్స్, గుడ్లు, అవిసె గింజల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని మధ్యాహ్నం లేదా రాత్రిపూట ఆహారంలో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

గ్రీన్ టీతో చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని మెరుపరచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. అయితే కేవలం సౌందర్యానికే కాదు, చర్మ ఆరోగ్యానికి కూడా గ్రీన్ టీ చక్కటి మందు లాంటిది. మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి, మొటిమల సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. దీనికి యాక్సిడెంట్ లక్షణాలే కారణం. టొమాటోతో..ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మ సమస్యలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వీటిని వంటల్లో ఎక్కువగా వాడడం వల్ల మొటిమల సమస్య నుంచి సులభంగా గట్టెక్కవచ్చు.

టొమాటోలను సూప్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాన్ని పొందవచ్చు. సరిపడినన్ని నీళ్ల తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలుసు, కానీ ఈ సులభమైన చిట్కాను పాటించే వారు మాత్రం తక్కువే అని చెబు తున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగాలనేది నిపుణుల సలహా. వీటితో పాటు రోజూ ఒక గ్లాసు కొబ్బరినీళ్ల లేదా తాజా కూరగాయల రసం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. •

# అక్షయ తృతీయ

హిందూ సాంప్రదాయంలో సంవత్సరంలోని 12 నెలల్లో అమావాస్య నుంచి పౌర్ణమి వరకు గల తిథులు విశిష్ట దినాలుగా సంతరించుకున్నాయి. అమావాస్య దీపావళికి, పాడ్యమి పోలి పాడ్యమిగా తృతీయ లేక తదియ అక్షయ తదియగా, చవితి గణేశ చవితిగా, పంచమి నాగుల పంచమిగా, షష్టి సుబ్రహ్మణ్య షష్టిగా, సప్తమి రథ సప్తమిగా, అష్టమి శ్రీకృష్ణాష్టమిగా, నవమి మహార్నవమిగా, దశమి విజయదశమిగా, ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశిగా, త్రయోదశి శని త్రయోదశిగా, చతుర్దశి నరక చతుర్దశిగా, పౌర్ణమి కార్తీక పౌర్ణమిగా విశేషతను సంతరించుకున్నాయి. అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మ. దీనిని సద్వినియోగం చేసుకుని అనంతమైన పుణ్యఫలాలు అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తారు. అక్షయ అంటే తరిగిపోనటువంటిది. నేడు చేసే పుణ్యకార్యాల ఫలం అక్షయం చేస్తూ తరిగిపోకుండా చేయమని చేసే వ్రతమే అక్షయ తృతీయ వ్రతం. ఈ రోజు చేసే దేవతా ప్రీతి కర్మలు, జపదాన, హోమాలు క్షయం కానంత మంచి ఫలితాన్నిస్తాయి. ఈ రోజు చేసే దానాలు అనుష్టాపరులకు, యోగ్యులకు చేసినట్లయితే శ్రీమహావిష్ణువు సంతృప్తి చెందుతాడని శాస్త్ర వచనం. మనలో జీవుడు మరొక శరీరంలో ప్రవేశించిన తరువాత కూడా అన్న సంకల్ప సహిత సముద్ర స్నానం విశేష ఫలితాన్నిస్తుంది.

నక్త వ్రతం, ఏక భుక్తం విశేషం. ఈ రోజు పరశురామ జయంతిగా కూడా కొలుస్తారు. క్లిష్ట సమస్యలకు పరిష్కారం కావాలనుకునేవారు ఈ రోజు నుంచి మండల కాలం పారాయణ చేసినట్లయితే అద్భుత ఫలితాలు కలుగుతాయి. రోజంతా ఉపవసించి రాత్రి సమయంలో స్త్రీలు లక్ష్మీదేవిని పూజించి కనకధారా స్తోత్రం, శ్రీసూక్తం, అష్టలక్ష్మీ స్తోత్రం మొదలైనవి పారాయణ చేసినట్లయితే సౌభాగ్యవంతులై, కుటుంబాలు సుఖసంతోషాలతో వర్థిల్లుతాయి. ఈ రోజున నారికేళం, తేనె, చెరకు రసం, గోక్షీరం మొదలైన వాటితో అభిషేకం చేసి వాటిని గృహమంతా చిలకరించినట్లయితే క్షేమంగా జీవించగలుగుతారు. జాతక చక్రంలో పితృదోషం ఉంటే, దాని నివారణకు పరమ పవిత్రమైన పుణ్యదినం అక్షయ తృతీయ. మన కంటికి కనిపించే గ్రహాలు సూర్యుడు, చంద్రుడు. సకల పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలంలో పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలములో పితృదేవతలను తలచుకుంటూ అన్నం, నెయ్యి, పప్పు కలిపిన చిన్న ముద్దలను ఎండుకొబ్బరిలో నిక్షిప్తం చేసి ఆహుతి చేసినట్లయితే వంశ పారంపర్యంగా శుభఫలితాలు పొందవచ్చునని జ్యోతిష పండితులు చెబుతారు. అక్షల తృతీయ నాడు మహావిష్ణువుకు చందనం సమర్పిస్తే విశ్వమంతా చల్లగా సుభిక్షంగా ఉంటుంది. దేవాలయాలలో ధవళ వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. ధవళ వస్త్రాలతో విగ్రహాలంకారులు చేస్తారు. ఈ రోజు చేసే ఏ దానానికైనా అక్షయ ఫలితం ఉంటుంది. మనం చేసే దాన ఫలితం మన తరువాత తరాలు కూడా అనుభవించవచ్చు అనే నమ్మకం.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

# నీటిలో పెరిగే మొక్కలు



**కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చు. స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోష్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగుతాయి. నికి అనుగుణంగా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి.వ ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్లు దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి. •**

# ఒత్తిడితో అజీర్తి

భారతీయులకు పిండి పదార్థాల పట్ల మక్కువ ఎక్కువ. పప్పు దినుసులు, బియ్యం. మన ప్రధాన ఆహారం. కాబట్టే కడుపు ఉబ్బరం అత్యంత సాధారణమైన ఆరోగ్య సమస్యగా మారిపోయింది. అయితే ఈ సమస్యను పరిష్కరించుకునే మార్గాలు కూడా ఉన్నాయి. పప్పుదినులు, తృణధాన్యాల్లో పిండి పదార్థాలు ఎక్కువ వీటిని పేగులు శోషించుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో పేగులు బ్యాక్టీరియా ఉత్పత్తి అయి కడుపుబ్బరం, త్రేన్పులు వేధిస్తాయి. పేగుల్లోని మంచి, చెడు బ్యాక్టీరియాల్లో హెచ్చుతగ్గులు, సున్నితమైన జీర్ణాశయం, వేగంగా తినడం, ఆహారాన్ని సరిగా నమలకపోవడం, వల్ల పొట్టలో వాయువులు ఉత్పత్తవుతాయి. ఒత్తిడి అజీర్తిని పెంచుతుంది. కడుపులోని కండరాలు బిగుతూగా మారతాయి. వ్యాధి నిరోధకశక్తికి కూడా కుంటుపడుతుంది. పొట్టలో ఆమ్లం ఉత్పత్తి కూడా పెరుగుతుంది. దాంతో అవసరానికి మించి పిండి పదార్థాల మీద యావ పెరగడం, అవి జీర్ణం కాకపోవడం వల్ల కడుపులో వాయువులు ఉత్తత్తి మొదలవడం మొదలవుతుంది. ఇవన్నీ కడుపుబ్బరాని దారి తీస్తాయి. గోరువెచ్చని నీళ్లలో జీలకర్ర, వాము, సోంపు గింజలు నానబెట్టి తాగితే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. అలాగే దాల్చిన చెక్క తీసుకుంటే, ఇన్‌ఫ్లమేషన్, రక్తంలో చక్కెర, ట్రైగ్లిజరైడ్స్ తగ్గుతాయి. వాంతులను తగ్గించి, జీర్ణశక్తిని పెంచే గుణం దాల్చిన చెక్కకు ఉంటుంది. వెల్లుల్లి, తోటకూర విత్తనాలు, అరటిపండ్లు వంకాయలు ప్రిబయాటిక్స్‌కు కోవకు చెందుతాయి. గ్రీన్‌టీ, యాపిల్స్‌లో ఉండే పాలిఫినాల్స్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతాయి.



కాబట్టి ప్రొబయాటిక్స్, పాలిఫినాల్స్‌ను తీసుకుంటూ ఉండాలి. నెయ్యి, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాబట్టి జీర్ణశక్తిని పెంచుకోవడానికి, కల్తీలేని తాజా నెయ్యి పరిమితంగా తీసుకోవాలి. నూనెలో వేయించే పదార్థాలు పేగుల్లో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతాయి. జీర్ణశక్తిని కుంటుపరుస్తాయి. కడుపుబ్బరాన్ని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండలి. గ్లూటెన్, డైరీ , ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను తగ్గిస్తే, కడుపుబ్బరం అదుపులోకొస్తుంది. తరచూ యాంటీ బయాటిక్స్ వాడుతూ ఉండడం, సలాడ్స్ తింటూ ఉండడం వల్ల పెగుల్లోనని బాక్టీరియాలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండాలి. •

# మష్రూమ్ మటర్ మసాలా

**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి, **తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ ముక్కలకు పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, సాగానికి కోసి, గోధుపి పిండివేసి



అల్లం వెల్లుల్లి పేస్టులను వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూవ్ మటర్ మసాలా రెడీ. •

### చెలి చిట్కాలు

సగం కోసిన నిమ్మకాయల్ని జిమ్లాక్ కవర్‌లోనో ఎయిర్‌టైట్ కంటైనర్, బీప్ వ్యాక్స్ పేపర్‌లో చుట్టి ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.

# అగ్నిమాపక దళ వారోత్సవాలు ప్రారంభం

## విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తం: డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తతో ఉంటుందని డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయం నందు అగ్నిమాపక సేవా వారోత్సవాల ప్రారంభ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా విధి నిర్వహణలో అమరుడైన బీహార్ కు చెందిన ఎస్.హెచ్. రవికాంత్ మండల్ కు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అగ్నిమాపక సేవా వారోత్సవాలను డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. మురళీమోహన్ మాట్లాడుతూ అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన విషయమై సమాచారం అందిన క్షణాల్లోనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆస్తి నష్ట నివారణకు, ప్రాణ నష్ట నివారణకు మా శ్రాయశక్తులా కృషి చేస్తున్నామని, అలాగే అగ్నికీలలు సమీప ప్రాంతాలకు వ్యాపించకుండ సమర్థవంతంగా అడ్డుకుని పెద్దమొత్తంలో నష్టం జరగకుండ నివారించగలుగుతున్నామన్నారు. విపత్తు, ప్రమాదాల సమయంలో కాకుండ ప్రజల్లో అవగాహన పెంచేందుకు వారోత్సవాలను సద్వినియోగం చేసుకుంటామని, పాఠశాలలు, కాలేజీలు, అపార్ట్ మెంట్లు, వైద్యశాలలు ఇలా ప్రజల వద్దకు తీసుకువెళ్లి వెళ్లి వారికి అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారుఅగ్రిమాపక సేవా వారోత్సవాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తారని డి. మురళీమోహన్ తెలిపారు. 1944, ఏప్రిల్ 14న పోర్ట్ స్ట్రైకింగ్ అనే షిప్ బాంబే పోర్ట్ లో బ్లాస్ట్ అయిందని, దానిలో ఎంతో మంది సిబ్బంది, ప్రయాణికులు గాయపడ్డారని వివరించారు. ఆ సంఘటన దృష్టిలో పెట్టుకని 1956 నుండి దేశంలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయని, ప్రజలు కూడా వేసవిలో




అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏడాది కాలంలో 892 రెస్క్యూ కాల్స్, 14223 అగ్నిమాపక కాల్స్ కు హాజరై 1055 మంది ప్రాణాలను రక్షించడం జరిగిందన్నారు. అలాగే అగ్ని ప్రమాదాల నుండి రూ. 935.26 కోట్ల ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. గతేడాది విజయవాడ పట్టణంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో మట్టి, బురదతో పేరుకుపోయిన 74వేల ఇళ్లు, 325 కిలోమీటర్ల రోడ్లును శుభ్రం చేయడం జరిగిందన్నారు. 55 మీటర్లు,90 మీటర్ల కన్నా ఎత్తులో ఉండే బిల్డింగ్ ల్లో జరిగే ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అవసరమైన మూడు ల్యాడర్ వాహనాలు సమకూర్చుకున్నామన్నారు. రాష్ట్రంలో మరో 111 అగ్నిమాపక వాహనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 253 కోట్లు విడుదల అయ్యాయన్నారు. ఆ నిధులతో సిబ్బందికి కావలసిన అధునాతనమైన పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నామన్నారు. ఈ ఏడాది ఆఖరునాటికి అధునాతన పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో శాలరీ అకౌంట్ కలిగియున్న వారు ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే రూ. కోటి నష్టపరిహారం అందిస్తున్నామని, విధి నిర్వహణ లో కాకుండ ఇతర కారణాలతో మృతిచెందిన వారికి రూ. 15లక్షలు అందిస్తున్నామని వివరించారు.అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని డి. మురళీమోహన్ తెలిపారు. రెండవ రోజు అనగా 15న ముఖ్యమైన ప్రజా ప్రదేశాలలో అనగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, మురికివాడల్లో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 16న ఎల్ పి జీ భద్రత, నిర్లక్ష్యం, అగ్నిప్రమాదాలు, విద్యుత్ భద్రత మొదలైన వాటిని హైలెట్ చేయడానికి అన్ని నివాస అపార్ట్ మెంట్ లలో అగ్ని నిరోధక తనిఖీలు లేదా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న విద్యాసంస్థలు లో అగ్నినిరోధక ఉపన్యాసం, అగ్నిమాపక కసరత్తుల నిర్వహణ చేపట్టనున్నామన్నారు. ఈ నెల 18న పరిశ్రమలు, పెట్రోల్ పంపులు, ఎల్ పి జీ నిల్వ గోడౌన్లు, ఆయిల్ ఇన్ స్టాలేషన్ లలో అగ్నినివారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 19న ఆసుపత్రులలో అగ్ని భద్రతా తనిఖీలు, ప్రథమ చికిత్స అగ్నిమాపక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఇక ఈ నెల 20న సొసైటీలలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు అనంతరం అగ్నిమాపక శాఖ వాహ నాల ర్యాలీని డి. మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఎస్ లు టి. ఉదయ్ కుమార్, జి. శ్రీనివాస్, ఆర్. జ్ఞానసుందరం, డిఎఫ్ ఓ ఏవీ శంకర్రావ్ తదితరులు ఉన్నారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - మరికొన్ని పాక్షికంగా రద్దు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్,గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ రైల్వే భద్రత, సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైలు సర్వీసులను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు :- తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 57403పాసింజర్ రైలును ఈ నెల 16నుంచి మే 18వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57404పాసింజర్‌ను ఈ నెల 15నుంచి 19వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 16వరకు, కదిరి దేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 17వరకు రద్దు చేశారు. బెంగళూరు-ధర్మవరం-బెంగళూరు మధ్య తిరిగే 06595/96 మెమోపాసింజర్ రైలు సర్వీసులను మే 5నుంచి 17వరకు,గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 77213పాసింజర్ మే 4నుంచి17వరకు, హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 77214పాసింజర్ మే 5 నుంచి 18వరకు,తిరుపతి నుంచి అమరావతి వెళ్లే నెంబర్ 12765ఎక్స్‌ప్రెస్ మే 6,10,13,17వ తేదీల్లో,అమరావతి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12766ఎక్స్‌ప్రెస్ మే 5,8,12,15వ తేదీల్లో రద్దు చేశారు. యశ్వంత్‌పూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571ఎక్స్‌ప్రెస్‌ను మే 12,13,15వ తేదీల్లో, బీదర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 16572ఎక్స్‌ప్రెస్ మే 12,13,14,16తేదీల్లో,యశ్వంత్‌పూర్ నుంచి లాతూర్ వెళ్లే నెంబర్ 16583ఎక్స్‌ప్రెస్‌ను మే 14,16,17వ తేదీల్లో,లాతూర్ నుంచి యశ్వంత్ పూర్ వెళ్లే నెంబర్ 16584ఎక్స్‌ప్రెస్‌ను మే 15న, షోలాపూర్ నుంచి హాసన్ వెళ్లే నెంబర్ 11311ఎక్స్‌ప్రెస్‌ను మే 11నుంచి 16వరకు,హాసన్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 11312ఎక్స్‌ప్రెస్ మే 12 నుంచి 17వరకు రద్దు చేశారు.


పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :- నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15నుంచి 16వరకు ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నర్సాపూర్-కదిరిల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలు సర్వీసులను కదిరి-ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను మే 1 నుంచి 16వరకు, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను మే 2నుంచి 17వరకు మచిలీపట్నం-అనంతపురంల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలును అనంతపురం,ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేలా కూటమి ప్రభుత్వం కుట్ర

## వైసిపి నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై టీడీపీ చేస్తున్న కుట్రలు మరోసారి బయటపడ్డాయని వైఎస్ ఆర్‌సిపి సీనియర్ నేత, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఒక పథకం ప్రకారం వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్‌పై హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడితో గత టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా భేటీ అవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి ఉనికిని లేకుండా చేయడానికే వెంకటేశ్వర్‌రావును ప్రయోగిస్తున్నారని మండి పడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్సీపీని టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం విద్వేషపూరిత రాజకీయాలకు తెరలేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను అంతం చేయాలన్న కుట్రకు టీడీపీ పథక రచన చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2018 అక్టోబర్ 25న అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై శ్రీనివాస్ అనే వ్యక్తి హత్యాయత్నంకు పాల్పడగా ఈ ఘటనను అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అవహేళన చేస్తూ మాట్లాడటమే కాకుండా..కేసును నీరుగార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస్‌ను హత్యాయత్నం జరిగిన సమయంలో ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా వెళ్లి పరామర్శించడం చూస్తుంటే గతంలో మిస్ చేసుకున్న అవకాశాన్ని ఈసారి పక్కాగా అమలు చేయాలన్న కుట్ర కనిపిస్తోంది. ఏబీవీ ఆలోచనపై అనుమానాలు ఉన్నాయన్నారు. మా అనుమానాలకు బలం చేకూర్చేలా జగన్ పర్యటనల్లో కూటమి సర్కార్ భద్రతను తగ్గించేసింది. గుంటూరు, అనంతపురం పర్యటనల్లో మాజీ ముఖ్యమంత్రికి కనీస భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు.

# రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. రైల్వే డివిజనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్,ఎస్ఆర్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్‌సి రాహుల్ మీనా,స్థానిక రైల్వే డీజిల్ షెడ్ అంబేద్కర్ పార్కులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,సీనియర్ డిఇఇ యల్లయ్య,డిఇఇ ఆర్ నాగేశ్వరరావు,డివిజనల్ సహాయ కార్యదర్శి జిఎస్ కిషోర్ కుమార్,ప్రభుతులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అసమానతలు వీడి మానవత్వం వర్థిల్లడమే అంబేద్కర్ వాదం అని అన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్,డీజిల్ షెడ్ బ్రాంచ్ కమిటీ సభ్యులు తిక్కస్వామి, మల్లికార్జున, నాగేశ్వర నాయక్, నారాయణ,సురేంద్రబాబు, ఆయా కార్మిక సంఘాల ప్రతినిధులు,సీనియర్ సబార్డినేట్లు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈయాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఆలోచన ఎలా వచ్చింది? కళ్యాణ్ రామ్‌ని ఎలా అప్రోచ్ అయ్యారు?** కళ్యాణ్ రామ్‌తో సినిమా చేయాలని ప్రొడ్యూసర్స్ అనుకున్నారు. అప్పటికే కళ్యాణ్ రామ్ డెవిల్ అమిగోస్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసి ఉన్నారు. ముందుగా మాస్ సినిమా చేద్దామని ఫిక్స్ అయ్యాము. మాస్ జోనర్‌లో హీరో క్యారెక్టర్‌ని తయారు చేశాను. తర్వాత ఒక పవర్ఫుల్ మదర్ క్యారెక్టర్‌ని అనుకున్నాం. ఈ మదర్ వైజయంతి లాంటి పవర్ఫుల్ క్యారెక్టర్ అయితే బాగుంటుందని అనుకున్నాం. ముందు హీరోకి చెప్పాం. ఆయన చేద్దాం అన్నారు కానీ విజయశాంతి ఒప్పుకుంటేనే చేద్దాం అని క్లియర్‌గా చెప్పారు. విజయశాంతికి కథ చెప్పాం.

**ఇందులో మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ఏమిటి?** హీరో క్యారెక్టర్ అండ్ మదర్ క్యారెక్టర్ ఎవరి ఐడియాలజీలో వాళ్ళు కరెక్ట్ గా ఉంటారు. అక్కడి నుంచే కాన్ ఫ్లిక్ట్ క్రియేట్ అవుతుంది. ఈ రెండు పవర్ ఫుల్ క్యారెక్టర్స్.

**మీరు రాజా చెయ్యి వేస్తే సినిమా చేశారు ఆ తర్వాత ఇంత గ్యాప్ రావడానికి కారణం?** కథలు ఒకే అయ్యాయి. ఒక పెద్ద హీరో సినిమాకి అడ్వాన్స్‌లు ఇచ్చి కూడా తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగాం. అలాగే యువీ క్రియేషన్ లో ఒక కథ కోసం మూడేళ్లు పాటు కూర్చున్నాం. అది నెక్స్ట్ చేయబోతున్నాం.

**సినిమా బిజినెస్ ఎలా ఉంది?** చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి చాలా మంచి బజ్ ఉంది.

**ఎన్టీఆర్ కళ్యాణ్ అన్న కాలర్‌ఎగరేస్తాడు అని చెప్పారు ఆ నమ్మకం ఎలా వచ్చింది?** ఎన్టీఆర్ సినిమా చూశారు. చూసిన తర్వాత వచ్చిన కాన్ఫిడెన్స్ అది.

**సాయి మంజ్రేకర్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఎమోషనల్ యాక్షన్ ఫిలిం ఇది. అలాంటి సీరియస్ ఫిలింలో కాస్త కూల్ బ్రీజా ఉండే క్యారెక్టర్ తనది. తన కరెక్ట్‌కి ఒక ఇంపార్టెన్స్ ఉంది.

**ఎన్ని ఫైట్స్ ఉన్నాయి? ఎలా డిజైన్ చేశారు?** విజయశాంతి ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ పృథ్వీ మాస్టర్ చేశారు. రామకృష్ణ మాస్టారు ఇంటర్వెల్, క్లైమాక్స్ రెండు ఫైట్లు చేశారు.



డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి

# 'పాంచ్ మినార్' టీజర్ లాంచ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పాంచ్ మినార్. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ ఏం బతుకురా నాది సాంగ్ వైరల్ అయ్యింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి టీజర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.



టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పాంచ్ మినార్ టైటిల్ చాలా బాగుంది. గోవిందరాజు చాలా పాషన్ ఉన్న వ్యక్తి. ఎలాగైనా సాధించాలి నిలబడాలనే కసి పట్టుదలతో ఈ సినిమాని తీశారు. కెమెరా వర్క్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాని చాలా రిచ్‌గా తీశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. డెఫినెట్‌గా ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమాతో రాజ్ తరుణ్‌కి కూడా బెస్ట్ స్టార్ట్ అవుతుందని నమ్ముతున్నాను. టీజర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని నమ్మకం కలిగింది. మంచి సినిమా. డెఫినెట్‌గా ఎంకరేజ్ చేయాలని ఈ వేడుకకు రావడం జరిగింది. ప్రొడక్ట్ చాలా ప్రామిసింగ్‌గా క్వాలిటీగా ఉంది. చిన్న బడ్జెట్‌లో క్వాలిటీ ప్రొడక్ట్ తీయడం అంత ఈజీ కాదు. చాలా కష్టపడాలి. అలాంటి కష్టం ఈ సినిమాకి పడ్డారు. ఇలాంటి మంచి సినిమాలు ఎంకరేజ్ చేయండి. గోవిందరాజు అండ్ టీంని బ్లెస్ చేయండి. అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. నిర్మాత ఎస్ కే ఎన్ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించి అందరికీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న రామ్‌కి అభినందనలు. శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్ ఇందులో మంచి పాట రాశారు. హీరోయిన్ రాశి సింగ్ తెలుగు నేర్చుకొని చాలా చక్కగా మాట్లడుతున్నారు. ఆమె మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఈ ఈవెంట్ చూస్తుంటే చాలా పాజిటివ్‌గా ఉంది. రాజ్ తరుణ్ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ సినిమాతో స్పాంటేనియస్ స్టార్ రాజ్ తరుణ్ అనే టైటిల్ ఇవ్వాలని నిర్మాతల్ని కోరుతున్నాను. తనది నేచురల్ టైమింగ్. తనకి ఇక్కడి నుంచి అన్ని మంచి శుభాలే జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, ఈ టీజర్ నాకు చాలా నచ్చింది. రాజ్ తరుణ్ నేను చాలా మంచి ఫ్రెండ్స్. శేఖర్ చంద్ర చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా దర్శకు లకు నిర్మాతలకి నటీనటులందరికీ ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ అన్నారు. డార్లింగ్ డార్లింగ్ స్వామి మాట్లాడుతూ, గోవిందరాజు డబ్బులు దగ్గర చాలా స్ట్రిక్ట్. ఈ సినిమాకి అంత డబ్బు పెట్టి తీశారు అంటే డెఫినెట్‌గా సినిమా మంచి లాభాలు చేస్తుందని అర్థం. మా ఎస్ కే ఎన్ విషయం లేనిదే ఏ ఫంక్షన్‌కి రారు. ఆయన ఈ కథ విని వెంటనే రావాలని ఇక్కడికి రావడం జరిగింది. టీజర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తే డెఫినెట్‌గా సినిమాకు రావాలనిపిస్తుంది. ఈ సినిమా అందరికీ మంచి పేరు తెస్తుంది అన్నారు.

# 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' నుంచి లిరికల్ సాంగ్

రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నసినిమా "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్". ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అర్జున్ దాస్యన్ నిర్మిస్తున్నారు. "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీ నుంచి ఏదో ఏదో.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఏదో ఏదో.. రిలికల్ సాంగ్‌కు పూర్ణాచారి క్యాచీ లిరిక్స్ అందించగా, సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు. కార్తీక్, హారిణి మంచి ఫీల్‌తో పాడారు. ఏదో ఏదో.. సాంగ్ ఎలా ఉందో చూస్తే...ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే అరే ఏంటిలా, ఉన్నట్టుండి



ముంచేశావిలా, మనసే ముసుగులు తీసే, అడుగులు వేసే బయటకు నీతోనే, కలిసే నిమిషం వణికే, పెదవులు పలికే తకధిమి తందానే.. అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు రాహుల్ విజయ్, నేహా పాండే, అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ, తదితరులు.

# అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'ఓదెల 2'

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా మూవీ క్రియేటర్ సంపత్ నంది విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల 2 ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?** పార్ట్ వన్ చేసినప్పుడు సీక్వెల్ చేయాలనే ఆలోచన లేదు. ఏదైనా అవకాశం ఉంటే చేయొచ్చు కదా అని చివర్లో ఒక లీడ్ ఇచ్చాం. పార్ట్ వన్ తెలుగులో చాలా పెద్ద సక్సెస్ అయింది. ఆహా వారు తమిళ్ రేట్స్ కూడా కొనుక్కున్నారు. దీన్ని హిందీలో రీమేక్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. డైరెక్టర్ అశోక్ ఈ సినిమాకి సీక్వెల్ ఎందుకు రాయకూడదు అని అడిగారు. ఒకసారి భీమ్స్‌తో మ్యూజిక్ సిట్టింగ్స్‌కి వెళ్లాను. అప్పుడు ఆ మ్యూజిక్ సిటింగ్స్ అవ్వలేదు కానీ ఈ సీక్వెల్ ఆలోచన అక్కడే క్రియేట్ అయింది.


**తమన్నా నాగసాధు లుక్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు?** మొదట మూడు లుక్స్ ట్రై చేసాం. తమన్నా చాలా ఫెయిర్‌గా ఉంటారు. నాగ సాధులు ఎండల్లో వుంటారు. ఆ స్కిన్ టోన్ వేరుగా ఉంటుంది. ఎన్ని మేకప్‌లు ట్రై చేసిన ఫేక్‌గా అనిపించేది. నాగ సాధువుల్లో ఫారినర్స్ కూడా ఉన్నారు. తమన్నా ఎండల్లో వుంటే పింకిష్‌గా మారతారు. అసలు మేకప్ లేకుండానే చేద్దామని అనుకున్నాం.

**ఈ సినిమా గ్రాఫిక్స్ విషయంలో హ్యాపీగా ఉన్నారా?** వెరీ హ్యాపీ. ఇండియన్ సూపర్ స్టార్ సినిమాల్లో ఉండే క్వాలిటీ గ్రాఫిక్స్ ఈ సినిమాలో ఉన్నాయి. దాదాపు 150 మంది విఎఫ్ఎక్స్ నిపుణులు గత ఆరు నెలలుగా ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నారు.

**అజినీస్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?** ఈ కథ అనుకున్న వెంటనే ఫైనల్ చేసిన ఫస్ట్ టెక్నీషియన్ అజినిష్. దానికి కారణం కాంతార. ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రా ర్డినరీగా ఉంటుంది. ఈ సినిమాకి బిగ్గెస్ట్ బ్లెస్సింగ్ అజినీస్ మ్యూజిక్.



సంపత్ నంది



ఖుషీ కపూర్ నయా లుక్

# 'దండోరా' సెకండ్ షెడ్యూల్

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు. ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, సృజన అడుసుమిల్లి ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ పేరజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియ జేశారు.




# ఎంజాయ్‌మెంట్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

వెరీ సక్సెస్ ఫుల్ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ సంభవం గుడ్ బ్యాడ్ అగ్లీ. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పించారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ సంభవం సక్సెస్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్ నిర్వహించారు.బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్‌లో నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఒకమంచి ఎక్స్పిరియన్స్. తెలుగులో చాలా బ్లాక్ బస్టర్ తీసాము. ఈ సినిమాని రోహిణి థియేటర్స్‌లో చూసాము. థియేటర్ ప్యాక్డ్‌గా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఉత్సాహంతో కేరింతలు కొడుతున్నారు. ఆ విజువల్‌ని మర్చిపోలేను. సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్. ఇదంతా మా హీరో అజిత్ వలన. డైరెక్టర్ అధిక్ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. అజిత్ చాలా సింపుల్ పర్సన్. ఆయన మనసుతో మాట్లాడే మనిషి. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అధిక్ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్. ఈ సినిమాని 95 రోజుల్లో పూర్తి చేశాడు. ఇంత గ్రాండ్ స్కేల్ ఉన్న సినిమాని 95 డేస్‌లో కంప్లీట్ చేయడం మామూలు విషయం కాదు. అధిక్ లాంటి డైరెక్టర్స్ ఇండస్ట్రీకి కావాలి. జివి, ప్రియా, కార్తీక్ అందరికీ థాంక్యూ. సునీల్‌తో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. ఈ సినిమా రెండు గంటల రోలర్ కోస్టర్ రైడ్. ఎక్కడ ఆగదు. పరిగెడుతూనే ఉంటుంది. తమిళనాడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఓవర్సీస్ అన్నిచోట్ల సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇది ఇక్కడితో ఆగదు. చాలా పెద్ద విజయం సాధించబోతుంది. అజిత్‌కి టీమ్ అందరికీ మరోసారి థాంక్యూ అన్నారు. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి మ్యూజిక్ స్ట్రాంగ్ పిల్లర్. జీవి ప్రకాష్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రియా క్యారెక్టర్ ఆడియన్స్‌ని అలరించింది. కార్తికేయ క్యారెక్టర్ కూడా ఈ సినిమాకి చాలా క్రూషియల్. సునీల్ ఇందులో క్యారెక్టర్ చేయడం నాకు చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. అజిత్ కూడా ఆ క్యారెక్టర్‌ని సునీల్ చేస్తేనే బాగుంటుందని అన్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. డిఓపి అభినందన్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. వాళ్ల తమిళ్లో చేసిన ఫస్ట్ సినిమా ఇది. నాకు చాలా సపోర్ట్ చేశారు. నవీన్ గారు లాంటి హంబుల్ స్వీట్ ప్రొడ్యూసర్‌ని నేను చూడలేదు. చాలా గొప్పగా చూసుకున్నారు. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం నవీన్ గారు. మైత్రి మూవీ మేకర్స్ తమిళనాడులో హిస్టరీ క్రియేట్ చేశారు.



# బంగారు బాబు కుమారుడి వివాహం

ఫార్మా రంగానికి చెందిన ఇద్దరు పారిశ్రామిక దిగ్గజాలు వియ్యమందితే ఆ వివాహ మహోత్సవం ఎంత ఘనంగా, ఎంత వైభవోపేతంగా జరుగుతుందో చెప్పటానికి వేదికగా నిలిచింది హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్. వివాహ వేడుకకు సినీ, రాజకీయ, ఫార్మా రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు తరలి రావటం వియ్యమందిన ఆ ఇద్దరు ప్రముఖుల పలుకుబడి, ప్రాభవాలకు నిదర్శనంగా నిలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్షియర్ ఆర్. సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈవీ రెడ్డి రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి వివాహ మహోత్సవం ప్రపంచ ఫార్మారంగంలో గొప్ప వ్యక్తిగా, శక్తిగా ఎదిగి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సీతారామిరెడ్డి రామసీత దంపతుల కుమార్తె శిరీషతో వైభవోపేతంగా జరిగింది. కాగా బంగారు బాబుకు సినిమా రంగంతో ఉన్న విశేష అనుబంధం నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు ఎందరెందరో సినీ ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ప్రముఖ నటీనటులు డాక్టర్ మురళీ మోహన్, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి, సహజనటి జయసుధ, ప్రముఖ నటులు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, సాయికుమార్, రఘుబాబు, దాసరి అరుణ కుమార్, తదితరులతోపాటు అగ్రశ్రేణి నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు, కే.ఎస్.రామారావు, సి.కళ్యాణ్, సునీల్ నారంగ్, జెమినీ కిరణ్, మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, యెర్నేని నవీన్, లగడపాటి శ్రీధర్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కే.ఎల్. కుమార్ చౌదరి, కే. అచ్చిరెడ్డి, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వ ప్రసాద్.



# 'మాస్ జాతర' సాంగ్ సూపర్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా ఖితు మేరా లవర్‌ఖిను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన తు మేరా లవర్ గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తు మేరా లవర్ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం ఇడియట్‌లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్‌గా మలిచిన తు మేరా లవర్ అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా మాస్ జాతరను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్‌తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మాస్ జాతర రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తారాగణం: సాంకేతిక బృందం: చిత్రం: మాస్ జాతర తారాగణం: మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల, దర్శకత్వం: భాను బోగవరపు నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఫణి కె. వర్మ.



# ఫోర్లు, సిక్సర్లతో సెంచరీలు


క్రిస్ గేల్


బ్రెండన్ మెకల్లమ్


అభిషేక్ శర్మ


రిషబ్ పంత్


యశస్వి జైస్వాల్

## దుమ్ము రేపిన ప్లేయర్స్

## ఐపిఎల్‌లో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** చాలా మంది బ్యాట్స్‌మెన్ ఫోర్లు, సిక్సులు, సెంచరీలు చేయడం సర్వసాధారణం. కానీ, పలువురు బ్యాట్స్‌మేన్లు ట్రెండ్‌ను మార్చారు. తమ ఇన్నింగ్స్‌లో కేవలం ఫోర్లు సిక్సర్లు అనే కాదు. ఆ ఇన్నింగ్స్‌లో వాళ్లు కొట్టిన సిక్సులు, ఫోర్లు కలిపితే సెంచరీ మార్క్ దాటింది. ఈ విధంగా ఐపిఎల్ 2008 నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది బ్యాట్స్‌మెన్ మాత్రమే ఈ ఘనతను సాధించగలిగారు. సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరు మీద ఉంది. ఐపిఎల్ 2013లో ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల ద్వారా 156 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు అతడు 2012లో తన 128 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 106 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అలాగే 2015 లో 115 పరుగులు చేసిన తన ఇన్నింగ్స్‌లో కూడా బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను 7 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. ఇక ఈ జాబితాలో బ్రెండన్ మెకల్లమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 2008 ఐపిఎల్‌లో తన 158 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీలు అంటే సిక్సర్లు, ఫోర్ల ద్వారా 118 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున ఆడుతున్న మెకల్లమ్ ఆర్సీబీతో జరిగిన ఆ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఇక 2025లో పంజాబ్ కింగ్స్‌పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన వారిలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని 141 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 116 పరుగులు చేసి 14 ఫోర్లు, 10 సిక్సర్లు కొట్టాడు. కాగా 2016 ఐపిఎల్‌లో డివిలియర్స్ 129 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 12 సిక్సర్లు బాదాడు. అలా బౌండరీలతో 112 పరుగులు సాధించాడు. 2015లో 133 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను 19 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. యశస్వి జైస్వాల్ బౌండరీలద్వారా 112 పరుగులుచేశాడు. 2023లో జైస్వాల్ 124 పరుగుల ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. 2008 ఐపిఎల్‌లో సనత్ జయసూర్య 114 పరుగులు చేసినప్పుడు, అతను బౌండరీల ద్వారా 102 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో సనత్ జయసూర్య 9 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. అలాగే ఐపిఎల్ 2018లో సన్ రైజర్స్‌పై రిషబ్ పంత్ 128 పరుగులు చేసినప్పుడు, ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 15 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. 2022లో డికాక్ తన 140 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు.



## ఐసిసి మహిళల వన్డేలో.. కొనసాగుతున్న బంగ్లాదేశ్ జోరు

### ఐర్లాండ్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బంగ్లాదేశ్ జట్టు జోరు కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన పోరులో బంగ్లాదేశ్ జట్టు 2 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలు పొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసింది. లౌరా డెలానీ (75 బంతుల్లో 63, 6 ఫోర్లు) హాఫ్ సెంచరీ సాధించగా, ఫ్రెండర్‌గాస్ట్ (41), అమీ హంటర్ (33) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రాబియా ఖాన్ 3, ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళల జట్టు 48.4 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 240 పరుగులు చేసింది. ఒక దశలో బంగ్లాదేశ్ 94 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రీతూ మోనీ (61 బంతుల్లో 67 పరుగులు నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో బంగ్లాదేశ్‌ను విజయతీరానికి చేర్పించిది. అంతకు ముందు కెప్టెన్ నిగార్ సుల్తానా (68 బంతుల్లో 51, 7 ఫోర్లు) అర్థశతకంతో ఆకట్టుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో ఫ్రెండర్‌గాస్ట్, అర్లీనా కెల్లి చెరో 2 వికెట్లు తీశారు. కాగా ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 4 పాయింట్లతో పట్టిన అగ్రస్థానానికి చేరింది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 15న స్కాట్లాండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

## స్విమ్మింగ్‌లో 16 యేళ్ల వరల్డ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:**నపురుషుల స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 16 ఏళ్లుగా ఎవరూ అధిగమించని ప్రపంచ రికార్డు తాజాగా బద్దలైంది. స్విమ్ ఓపెన్ స్టాక్ హోమ్ టోర్నమెంట్‌లో జర్మనీకి చెందిన లుకాస్ మార్టిన్ ఈ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గిన లుకాస్ మార్టిన్ 400 మీటర్లను 3 నిముషాల 39.96 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో 2009 నుండి పాల్ బీడెర్మన్ (3 నిముషాల 40.07 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మార్టిన్ అధిగమించాడు.. 2009లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఛాపియన్‌షిప్‌లో సూపర్ సూట్స్ ధరించి బీడెర్మన్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక 2010లో ప్రపంచ స్విమిఇ్మంగ్ సమాఖ్య సూపర్ సూట్స్‌ను నిషేధించింది.

## వరల్డ్ కప్ ఆర్చరీలో.. భారత్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత్ జట్టుకు రజత పతకం లభించింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్లో భారత్‌కు చెందిన బొమ్మదేవర ధీరజ్, అతాను దాస్, తరుణ్ దీప్ రాయ్‌లతో కూడిన భారత్ జట్టు 1-5 సెట్‌ల తేడాతో లీ జాంగ్‌యువాన్, కావో వెన్‌చావో, వాంగ్ యాన్‌లతో కూడిన చైనా జట్టు చేతిలో ఓటమి చవి చూసింది. తొలి సెట్‌లో రెండు జట్లు 54-54తో సమంగా నిలిచి చెరో పాయింట్ దక్కించుకున్నాయి. రెండో సెట్‌ను చైనా 58-55తో నెగ్గి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మూడో సెట్‌ను చైనా 55-54తో సొంతం చేసుకుని 5-1తో స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. ఆర్చరీ సీజన్ తొలి టోర్నీలో ఇప్పటి వరకూ భారత్‌కు మూడు పతకాలు లభించాయి.

## ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో.. భారత్ డబుల్స్ ఓటమి




**న్యూఢిల్లీ:** మెక్సికో సిటీ ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-125 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ మూడో ర్యాంకర్ శ్రీరామ్ బాలాజీ జోడీ పోరాటం ముగిసింది. మెక్సికో సిటీలో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ శ్రీరామ్-మెక్సికో చెందిన మిగెల్ రేయ్ వరేలా ద్వయం 4-6, 5-7తో మెక్సికోకు చెందిన సాంటియాగో గొంజాలెజ్-అమెరికాకు చెందిన ఆస్టిన్ క్రాయిసెక్ జోడీ చేతిలో పరాజయం పాలైంది. 86 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-వరేలా మూడు ఏస్‌లు సంధించి, ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లు చేశారు.. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశారు. సెమీ ఫైనల్లో ఓడిన శ్రీరామ్-వరేలాలకు 3,470 డాలర్లు (2లక్షల 98 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## చైనాలో ఆపిల్ ఉత్పత్తి స్టార్ట్: టిమ్ కుక్

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటున్నాయి. అపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడిస్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన అపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగిస్తుందని వెల్లడించారు.

చైనా విషయంలో కొంత గందర గోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రాయం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభించడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. ఆపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరికరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా



ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయి అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి. ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్లపై ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో ఆపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.

## ఎఫ్‌పిఐలు రూ.31,575 కోట్లు విత్‌డ్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌తో సహా చాలా దేశాలపై అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారీ మొతనతంలో నిధులను ఉపసంహరించు కున్నారు. దేశ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతర్జాతీయంగా ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, పెరుగుతున్న టారిఫ్ ఆందోళన కారణంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. డేటా ప్రకారం ఏప్రిల్ 1-11 తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీల నుంచి రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నాయి. దీంతో 2025లో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు మొత్తం ఔట్‌ఫ్లో రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుతానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం కారణంగా మాత్రమే భారత్ ఈక్విటీల్లో అమ్మకాలు జరుగుతున్నాయి. కీలక భౌగోళిక రాజకీయాల్లో రిస్క్ ఆధారంగా మార్కెట్లు ప్రతిస్పందిస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం నేపథ్యంలో కొంతకాలానికి ఎఫ్‌పిఐలు తిరిగి భారత్‌ను పెట్టుబడులకు ఎంచుకుంటాయని ఇన్వెస్టర్లు తెలిపారు. భారత్‌కు స్వతహాగా ఉన్న స్థానిక డిమాండ్, వాణిజ్యపరమైన నిర్ణయాలు దీర్ఘకాలంలో ఎఫ్‌పిఐలకు భారత్ సరైన ఎంపికగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.




## బెల్జియంలో చోక్సీ అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఛోక్సీని అరెస్టు చేయగా, ప్రస్తుతం అతడు జైల్లోనే కొనసాగుతున్నాడు. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు చోక్సీ అప్పగింతకు బెల్జియం ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13,500 కోట్లకు పైగా మోసం చేశారని అభియోగాలున్నాయి. 2018లో ఆరోపణలు వెలువడిన అనంతరం అనంతరం చోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోడీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) విదేశాలకు పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం పొందగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. వీరిని ఇండియాకు రప్పించేందుకు భారత ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవల ఇండియా పర్యటన కోసం ఆంటిగ్వాబార్బుడా విదేశాంగ మంత్రి ఈపీ ఛెత్ గ్రీన్ వచ్చారు. మెహుల్ చోక్సీ ప్రస్తుతం తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. అయితే ఛోక్సీ తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకు న్నాడని గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన భార్య ప్రీతి చోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు సమచారం. అయితే ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల కింద జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా ఉండొచ్చు. దీనికోసం ఛోక్సీ తప్పుడు పత్రాలు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక, చోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో నిందితుడు నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పై పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ విజిల్ బ్లోవర్ హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశానికే ఛోక్సీ వల్ల మోసపోయిన వారందరికీ ఇది శుభవార్త. వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకొచ్చి, దోచుకున్న డబ్బును తిరిగి పొందడం ముఖ్యం. అయితే ఛోక్సీ భారతదేశానికి తిరిగి తీసుకురావడం అంత సులభం కాదు. ఎందుకుంటే దీని నుంచి తప్పించుకునేందుకు విజయ మాల్య చేసినట్లుగా యూరప్‌లో ఉన్న ఉత్తమ న్యాయవాదులను నియమిస్తారు. గతంలో కూడా ఆంటిగ్వా బార్బుడాలో పట్టుబడినప్పుడు మంచి న్యాయవాదులను నియమించుకోవడం వల్ల తప్పించుకోగలిగాడు. ఈ సారి మాత్రం భారత ప్రభుత్వం విజయం సాధిస్తుందని నేను కోరుకుంటున్నా అని హరిప్రసాద్ అన్నారు.



## పెరగనున్న ఎసి ధరలు


**ముంబై, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏప్రిల్‌లో ఎయిర్ కండీషనర్లకు గిరాకీ పెరుగుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే దక్షిణాదిన అడపాదడపా వర్షపాతం, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోకి కొన్ని చోట్ల మోస్తరు వర్షం కారణంగా అమ్మకాలపై ప్రభావం చూపినప్పటికీ, తాజా వాతారణ సూచనల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయనే సంకేతాలు రెండంకెల స్థాయిలో డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నాయి. ఈ క్రమంలో అందుకు తగినట్లు విడిభాగాల కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. బ్లూస్టార్, శాంసంగ్, హైయర్ సహా ఎసి తయారీ కంపెనీ ఈ నెలలో 5శాతం మేర ధరలు పెంచనున్నట్లు సంకేతాలిచ్చాయి. ముడిసరుకుల వ్యయానికి తోడు కరెన్సీ మార్పిడిలో హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ రూమ్ ఎసి విభాగం ప్రధానంగా చైనా నుంచి వచ్చే కంప్రెసర్లు, పిసిబిలు, ఫ్యాన్ మోటార్లు వంటి కీలక భాగాల దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ట్రంప్ టారిఫ్ పరిణా మాలపై పరిశ్రమ అప్రమతనతంగా ఉంది. హైయర్ ఇండియా ఏప్రిల్ 15 నుంచి రూమ్ ఎసిల ధరలను 4-5శాతం పెంచుకున్నామని హెయిర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ సతీష్ అన్నారు. ముడిసరుకు ఖర్చు, మారకపు రేటు ఆధారంగా ఇప్పటికే ఎసి ధరలను 5శాతం పెంచామని బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ పేర్కొన్నారు. రాగి, ఉక్కు, అల్యూమినియం సహా పలు ముడి పదార్థాల ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో డాలర్ వర్సెస్ రూపాయి మారకం విలువ అస్థిరంగా ఉందని ఆయన అన్నారు. శాంసంగ్ కూడా 3శాతం పెంచాలని నిర్ణయించినట్లు కంపెనీ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ జూప్రాన్ ఆలం వెల్లడించారు.



# వాణిజ్యం

## జుకర్‌బర్గ్ సేల్స్ లిస్ట్‌లో వాట్సప్, ఇన్‌స్టా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు చిక్కులు ఎదురయ్యాయి. ఈ కంపెనీ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కోబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ఈ విచారణ ప్రారంభం కానుంది. 37 రోజుల పాటు కొనసాగే ఈ ప్రక్రియలో.. మెటాపై యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించనుంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై విచారించనుంది. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాలని కంపెనీపై ఎఫ్‌టీసీ ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈ సందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఇ-మెయిల్ కూడా ఉంది. 'పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం' అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జేమ్స్ బోస్‌బర్గ్ నేతృత్వంలో ఈ విచారణ జరగనుంది. పర్సనల్ సోషల్ నెట్‌వర్కింగ్ సేవల్లో మెటాకు గుత్తాధిపత్యం ఉందా? లేదా? అనే అంశాన్ని మొదట కమిషన్ నిర్ణయించనుంది. మరోవైపు, ఈ విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ పరిణామాలు టెక్ ఇండస్ట్రీని కుదిపేస్తాయని పేర్కొంటున్నారు. ఆర్థికంగానూ మెటాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.